
WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 192 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 7 జూలై 2025 | వెల : 2-00

# పెరుగుతున్న సిజేరియన్లు



- ప్రమాదంలో తల్లీబిడ్డల ఆరోగ్యం
- రాష్ట్రంలో 53 శాతం దాటేసిన సిజేరియన్లు
- ప్రభుత్వ వైద్యశాలల్లో 39.93 శాతం
- ప్రైవేట్ ఆసుపత్రుల్లో 63.85 శాతం

**అమ్మదనాన్ని ఆస్వాదించే తొలి అడుగు తడబడుతోంది ముందే ఆసుపత్రిలో చేరి, నొప్పి బాధ తెలియకుండానే ప్రసవం చేయించుకునేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.**

లోకం చూసే ప్రతి బిడ్డ జననం వెనుక ఓ తల్లి ప్రసవవేదన ఉంటుంది. తన బిడ్డ గర్భం నుంచి బయటకు వచ్చి ఊపిరి పీల్చుకుంటే అప్పటివరకు పడిన బాధను మర్చిపోయి ఆ పసిగుడ్డును ఆప్యాయంగా హత్తుకుంటుంది. అమ్మదనానికి ఓ గుర్తింపుగా చెప్పుకొనే ఈ పురిటి నొప్పులు ఆ సమయంలో అరుపులు ఇప్పుడు వినిపించట్లేదు. ప్రస్తుతం తల్లికి నొప్పి తెలియకుండానే బిడ్డలు భూమ్మీదకు వస్తున్నారు. ఇందుకు కారణం పెరుగుతున్న సిజేరియన్ ప్రసవాలే. వైద్యరంగంలో పెరుగుతున్న వ్యాపార ధోరణితో రోజురోజుకు సిజేరియన్లు పెరుగుతున్నాయి. తర్వాత వచ్చే సమస్యలతో ఏకంగా గర్భసంచి తొలగింపు కేసులూ ఎక్కువవుతున్నాయి. అదేవిధంగా కొత్తగా వృత్తిలోకి - మిగతా3లో



## బిహార్ గూండాల రాజ్యంగా మారిపోయింది

- నేడు బిహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో నివసిస్తోంది
- రాష్ట్రంలో నేరాలు జరగడమనేది సాధారణంగా మారిపోయింది
- వీటిని నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## రఫేల్ యుద్ధ విమానాలకు వ్యతిరేకంగా చైనా దుష్ప్రచారం..!

- ఫ్రెంచ్ ఇంటెలిజెన్స్ నివేదిక..!
- ఫ్రెంచ్ యుద్ధ విమానాల సామర్థ్యంపై సందేహాలను లేవనెత్తేందుకు ప్రయత్నిస్తోంది
- చైనా తమ యుద్ధ విమానాలు రఫేల్ కంటే మెరుగైన ప్రదర్శన చేసినట్లుగా డ్రాగన్ దేశం ప్రచారం



## హిమాచల్‌లో 75 మరణాలు..

- వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధింపు
- పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం
- హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115-204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది

# సీఎం చంద్రబాబు 10న కొత్తచెరువు పర్యటన



- రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయండి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌లి, జిల్లా ఎస్పీ వి.రత్న
- ముఖ్యమంత్రి పర్యటనపై దిశానిర్దేశం

స్వర్ణసాగరం పుట్టపర్తి

శ్రీ సత్య సాయి జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీన కొత్తచెరువులో పర్యటించే అవకాశం ఉంది. అయితే ఇంకా అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉంది... ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కొత్తచెరువు లోని శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో ఎస్పీ వి.రత్న, జేసి అభిషేక్ కుమార్..లతో కలసి అధికారులతో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటనపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ..దరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీన కొత్తచెరువు జడ్పి బాలురు, బాలికల పాఠశాలలు, శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజిలలో జరిగే మెగా పిటిఎం 2.0 కార్యక్రమంలో - మిగతా3లో



### 9న చిత్తూరు జిల్లాకు వైఎస్ జగన్..

## కూటమి సర్కార్‌లో అలజడి

- చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు కష్టాలు పడుతున్నారు
- రైతులను జ్యూస్ ఫ్యాక్టరీలు దోచుకుంటున్నాయి
- ఈ నెల 9న వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వంలో కదలిక
- జ్యూస్ ఫ్యాక్టరీలు వద్ద క్యూలైన్‌లో టోకెన్లు ఇచ్చి తక్కువ ధరకే దోచుకుంటున్నాయి
- చాలా చోట్ల 3 నుంచి 4 రూపాయలకే జ్యూస్ ఫ్యాక్టరీలు దోచుకుంటున్నాయి.

### చంద్రబాబు పాలన చూసే

## రాష్ట్రానికి పెట్టుబడులు

- సీఎం చంద్రబాబు పాలన చూసే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు
- 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది
- వైకాపా హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తమ ప్రభుత్వం చెల్లిస్తుంది
- ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



స్వర్ణసాగరం విజయనగరం

రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఆదివారం విజయనగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు పాలన చూసే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు. విజయనగరం జిల్లాలో - మిగతా3లో



### రాజకీయ రంగంలోకి

## ఎలాన్ మస్క్

- పార్టీ గుర్తును రెండు తలల పాము మీమ్
- ది అమెరికా పార్టీ' అనే పేరుతో మూడో రాజకీయ శక్తిని ప్రకటించిన మస్క్
- త్వరలోనే పార్టీ లోగో ప్రకటన

### ఆ సామాజిక వర్గం వారికి

## బీసీ డి ధృవీకరణ పత్రాలు జారీకి చర్యలు

**రాష్ట్రవ్యాప్తంగా నగరాలకు బీసీ – డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు**

స్వర్ణసాగరం అమరావతి



రాష్ట్రవ్యాప్తంగా నగరాలు సామాజికవర్గానికి బీసీ డి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను టీడీపీ బీసీ నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేశ్వరరావు సారథ్యంలో ఆ సామాజిక వర్గ నేతలు కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలకు బీసీ – డీ కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని జీవో ఉన్నా ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి వారు తీసుకువెళ్లారు. అయితే కేవలం విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నంతో - మిగతా3లో

# రఫేల్ యుద్ధ విమానాలకు వ్యతిరేకంగా చైనా దుష్ప్రచారం!

ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ యుద్ధ విమానాలకు వ్యతిరేకంగా చైనా రాయబార కార్యాలయాల ద్వారా ప్రచారం చేస్తోందని.. ఫ్రెంచ్ యుద్ధ విమానాల సామర్థ్యంపై సందేహాలను లేవనెత్తేందుకు ప్రయత్నిస్తోందని ఫ్రెంచ్ సైనిక, నిఘా సంస్థలు ఓ నివేదికలో వెల్లడించాయి. ఇటీవల భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఈ ప్రచారం భారీగా పెరిగింది. చైనా తమ యుద్ధ విమానాలు రఫేల్ కంటే మెరుగైన ప్రదర్శన చేసినట్లుగా డ్రాగన్ దేశం ప్రచారం చేసుకుంటున్నది. నివేదికల ప్రకారం.. చైనా రాయబార కార్యాలయాల్లో పోస్ట్ అయిన రక్షణశాఖ అధికారులు వివిధ దేశాలను రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయొద్దని పట్టుబడుతున్నట్లుగా పేర్కొన్నాయి. రఫేల్ జెట్‌లను కొనుగోలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్న ఇండోనేషియాను ఒప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే, చైనా తన యుద్ధ విమానాలను ప్రమోట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నది. వాటిని కొనుగోలు చేయాలని ఆయా దేశాలపై ఒత్తిడి తీసుకువస్తున్నది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మే నెలలో భారత్–పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. భారత్ మిస్సైల్స్, యుద్ధ విమానాలను ఉపయోగించి పాక్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అయితే, పాక్ వాడిన చైనా తయారు చేసిన ఆయుధాలు, ముఖ్యంగా యుద్ధ విమానాలతో పాటు భారతదేశం వాడిన ఫ్రెంచ్‌లో తయారైన రఫేల్ యుద్ధ విమానాలకు వ్యతిరేకంగా ఎలా పని చేశాయో తెలుసుకునేందుకు సైనిక నిపుణులు ప్రయత్నిస్తున్నారు. మూడు రఫేల్ జెట్లతో సహా ఐదు భారత యుద్ధ విమానాలను కూల్చివేసినట్లుగా పాకిస్తాన్ చెప్పుకుంటున్నది. అయితే, అయితే, ఫ్రెంచ్ వైమానిక దళ చీఫ్ జనరల్ జెరోమ్ బెల్లాంజర్ మాట్లాడుతూ.. ఉద్రిక్తతల సమయంలో భారత్ ఒక



రఫేల్ యుద్ధ విమానం.. ఒక సుఖోయ్, మిరాజ్2000 సహా మూడు యుద్ధ విమానాలను మాత్రమే కోల్పోయి ఉండవచ్చన్నారు. ఫ్రాన్స్ రఫేల్ యుద్ధ విమానాలను విక్రయించిన అన్ని దేశాల్లో రఫేల్ లక్ష్యంగా చేసుకోవడం ఇదే తొలిసారి. యుద్ధ విమానం కూల్చివేసినట్లయితే ఆ దేశాన్ని దాని గురించి ప్రశ్నించాలని జెల్లాంజర్ పేర్కొన్నారు. రఫేల్, సంబంధిత పరికరాలు ఫ్రాన్స్ ఆయుధ ఎగుమతుల్లో కీలకం. వివిధ దేశాలతో ఫ్రాన్స్ సంబంధాలను మెరుగుపరచడానికి ఇది ప్రధాన మార్గం. ముఖ్యంగా ఆసియాలో చైనా తన ఆధిపత్యాన్ని పెంచుకుంటున్నది. ఈ రోజుల్లో ఫ్రాన్స్ సైతం చైనా ప్రచారాన్ని ఎదుర్కొంటున్నది. ఇందులో పాకిస్తాన్‌తో పాటు చైనా ఉన్నది. సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. రఫేల్ ఫేక్ ఫొటోలను ప్రచారం చేస్తున్నారు. ఏఐతో జనరేటెడ్ కంటెంట్, వీడియో గేమ్ క్లిప్పింగ్‌తో రఫేల్‌ను అపఖ్యాతి పాలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్–పాక్ మధ్య వివాదం తర్వాత వెయ్యికిపైగా సోషల్ మీడియా ఖాతాలను సృష్టించగా.. అవన్నీ చైనాకు సాంకేతికను ప్రచారం చేసేందుకు ప్రయత్నించడం గమనార్హం. అయితే, ఇందులో చైనా ప్రభుత్వం ప్రమేయం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# రాజకీయ రంగంలోకి ఎలాన్ మస్క్

**వాషింగ్టన్:** అమెరికా రాజకీయాల్లో కీలక మలుపు అంటూ,. ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ రాజకీయ రంగంలోకి వస్తున్నానంటూ ఆయన స్వయంగా షేర్ చేసిన కొత్త పార్టీ ప్రకటన.. తాజాగా పెద్ద చర్చకు దారి తీసింది. ది అమెరికా పార్టీ' అనే పేరుతో మూడో రాజకీయ శక్తిని ప్రకటించిన మస్క్, ఆ పార్టీకి రెండు తలల పాము మీమ్‌ను షేర్ చేశారు. కానీ మస్క్ నిజంగానే కొత్త పార్టీని పెట్టారా.. ?లేక జనాల్ని వెర్రివాళ్లను చేయడానికే ఇలా చేశారా అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఎందుకంటే.. అమెరికన్ చట్టాల ప్రకారం..ఆయన అధ్యక్షుడిగా ఎన్నికల బరిలోకి దిగేందుకు అనర్హులు. దీంతో మస్క్ కొత్త పార్టీపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. మస్క్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికల్లో పోటీ చేస్తారా? లేదంటే.. కొత్త పార్టీ లేదు. ఏమీ లేదు. తూచ్ అని పక్కకు తప్పుకుంటారా? అని చూడాల్సి ఉండగా.. మస్క్ 2028లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నా, అమెరికన్ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆయన అనర్హులు. ప్రస్తుత అమెరికా రాజ్యాంగాల ప్రకారం.. ఆర్టికల్ 2, సెక్షన్ 1 ప్రకారం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు సదరు అభ్యర్థి అమెరికా పౌరుడై ఉండాలి. తద్వారా మస్క్‌కు అర్హత లేదు. కారణం ఆయన జన్మస్థలం దక్షిణాఫ్రికా కావడం.

**మస్క్ పార్టీపై సవాలక్ష ప్రశ్నలు**

ఈ నేపథ్యంలో, మస్క్ పార్టీ విస్తరణకు ముందు వ్యతిరేక వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ఆయన మాత్రం అధ్యక్ష పదవిపై నిర్ణయం వచ్చే ఏడాది చెబుతానంటూ ట్వీట్ చేశారు. ఇంతకీ.. మస్క్ టార్గెట్ ఏంటి? అమెరికాను పాలించాలని చూస్తున్నారా? పార్టీగా ప్రభావం చూపాలని అనుకుంటున్నారా? అనేది సదరు అమెరికన్ పౌరుల్లో పుట్టుకొస్తున్న సవాలక్ష ప్రశ్నలు.. ఈ ప్రశ్నలన్నింటికి కాలమే సమాధానం చెప్పాల్సి ఉంది. ఈ క్రమంలో మస్క్ కొత్త పార్టీ ఏర్పాటు? అందుకు గల కారణాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. అమెరికాలో ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష రిపబ్లికన్, డెమోక్రాట్ పార్టీలు ప్రజల స్వేచ్ఛను హరించుతున్నాయని మస్క్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ప్రతిపాదించిన కీలక 'బిగ్ బ్యూటిఫుల్ బిల్' చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లు ఆమోదం పొందిన వెంటనే, మస్క్ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం జులై 4న తన కొత్త పార్టీని ప్రకటించారు. ముందుగా కొత్త పార్టీ స్థాపన విషయంలో నెటిజన్ల



అభిప్రాయాల్ని సేకరించారు. కొత్త పార్టీకి మద్దతుగా 1.2మిలియన్ల మంది నెటిజన్లు స్పందించారు. దాదాపు 80 శాతం మంది మస్క్‌కు మద్దతు తెలిపారు. ఈ ఫలితాల ఆధారంగా, ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ ఆయన కొత్త పార్టీని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

త్వరలోనే పార్టీ లోగో ప్రకటన

పార్టీ పేరు ది అమెరికా పార్టీగా నామకరణం చేసినా.. పార్టీ గుర్తును రెండు తలల పాము మీమ్‌ను షేర్ చేస్తూ తన పార్టీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నిలబడుతుందనే సంకేతాలిచ్చారు. ఇది అధికారిక పార్టీ లోగోగా ప్రకటించలేదు కానీ.. ప్రారంభ దశలో పార్టీ భావజాలానికి ప్రతీకగా ఈ చిహ్నాన్ని ఉపయోగిస్తున్నారు. భవిష్యత్తులో పార్టీకి ప్రత్యేక లోగో, జెండా, రంగులు ప్రకటించే అవకాశం ఉంది.

వచ్చే ఏడాది ఎన్నికల్లో మస్క్ పోటీ

ఇక వచ్చే ఏడాది అమెరికాలో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో 2%–%3 సెనేట్ స్థానాలు, 8%–%10 ప్రతినిధుల సభ స్థానాల్లో ఎలాన్ మస్క్ పోటీ చేయనున్నారంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం, ప్రభుత్వ ఖర్చులను తగ్గించడం. తన పార్టీ ద్వారా ప్రజల గొంతుకను వినిపించడమే తన పార్టీ ఉద్దేశమనే నినాధాలతో ప్రజల్లోకి వెళ్లనుంది.

ఎన్నికల్లో మస్క్ లేజర్ ఫోకస్ వ్యూహం

అమెరికాలో ప్రతినిధుల సభ సభ్యుల పదవీకాలం కేవలం 2 సంవత్సరాలు. పదవీ కాలం పూర్తయిన వెంటనే ప్రతినిధుల సభలోని 435 స్థానాలకు, సెనేట్ లోని 34 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తన పార్టీ సైతం ఈ ఎన్నికల బరిలో దిగేలా ఎలాన్ మస్క్ లేజర్ ఫోకస్ వ్యూహాన్ని అమలు చేయనున్నారు. ఈ స్ట్రాటజీ ప్రకారం దేశంలోని అన్నీ స్థానాల్లో పోటీ చేయకుండా.. కేవలం గెలిచే స్థానాల్లో పోటీకి దిగడం, గెలుపు సమీకరణాల్ని మార్చే ప్రయత్నం చేయడం వంటి అంశాలు దీని కిందకే వస్తాయి.

**మస్క్ ముందున్న సవాళ్లు**

కాగా,మస్క్ సంపద, ప్రభావం ఉన్నప్పటికీ, మూడో పార్టీగా ఎదగడం సవాలుతో కూడుకున్నదే. గతేడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ తరుపున మస్క్ ప్రచారం చేశారు. ఆ సమయంలో నేను అమెరికా అధ్యక్షుడిని కాలేను. ఎందుకంటే? నేను సౌతాఫ్రికాలో జన్మించాను. మా తాత అమెరిన్. నేను ఆఫ్రికన్. కాబట్టి నేను అమెరికాకు అధ్యక్షుడిని కాలేను. రాకెట్లను, కార్లను నిర్మించడమే తన లక్ష్యమని చెప్పుకున్న మస్క్ ఇప్పుడు అకస్మాత్తుగా పార్టీ ప్రకటించడం.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని ఉందని పరోక్ష సంకేతాలివ్వడంపై అమెరికన్లు పెదవి విరుస్తున్నారు. మస్క్‌కు ఎలక్షన్ ఎర్రి ఉందంటూ మండిపడుతున్నారు.

# ఇతరుల జోక్యం లేకుండా'.. దలైలామాకు అమెరికా శుభాకాంక్షలు

**వాషింగ్టన్:** ఈరోజు (జూలై 6) టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు ప్రపంచం నలుమూలల నుంచి శుభాకాంక్షలు అందుతున్నాయి. అయితే అమెరికా దలైలామాకు ప్రత్యేక సందేశంతో శుభాకాంక్షలు తెలిపింది. ఒకవైపు టిబెటిన్లకు మద్దతు పలుకుతున్నట్లు, మరోవైపు చైనాను హెచ్చరిస్తున్నట్లు అమెరికా సందేశం ఉండటం విశేషం. 90వ పుట్టినరోజు జరుపుకుంటున్న దలైలామాకు అమె రికా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. టిబెటన్లు తమ మత పెద్దలను స్వేచ్ఛగా, 'ఇతరుల జోక్యం లేకుండా' ఎన్నుకునే సామర్థ్యాన్ని కాపాడుకునేందుకు అమెరికా మద్దతు ఇస్తుందని పేర్కొంది. ప్రపంచానికి దలైలామా ఐక్యత, శాంతి, కరుణల సందేశాన్ని అందిస్తూ, ప్రజల్లో శాంతి నెలకొల్పుతున్నారని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో పేర్కొన్నారు. చైనా పేరు ఎత్తకుండానే రూబియో.. టిబెటన్ల సాంస్కృతిక, మత స్వేచ్ఛకు అమెరికా మద్దతు ఇస్తుందనే సందేశాన్ని తెలియజేశారు. టిబెటన్ల హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛల పట్ల



గౌరవాన్ని పెంపొందించేందుకు యునైటెడ్ స్టేట్స్ కట్టుబడి ఉందన్నారు. టిబెటన్ల ప్రత్యేక భాష, సాంస్కృతిక, మతపరమైన వారసత్వాన్ని కాపాడే ప్రయత్నాలకు తాము మద్దతు ఇస్తున్నామని, ఇతరుల జోక్యం లేకుండా వారు మత పెద్దలను స్వేచ్ఛగా ఎన్నుకునే సామర్థ్యాన్ని కాపాడుతామని అన్నారు. తదుపరి దలైలామాను ఎన్నుకునే హక్కు తమకే ఉందని చైనా చెబుతున్న ప్రస్తుత తరుణంలో అమెరికా వ్యాఖ్యలు కీలకంగా మారాయి. కాగా టిబెట్‌పై చైనా చారిత్రక అధికారాన్ని డిమాండ్ చేస్తోంది. సామ్రాజ్య యుగం నాటి సంప్రదాయాలను గుర్తుచేస్తూ, తదుపరి దలైలామాను ఆమోదించే హక్కు తమకే ఉందని బీజింగ్ తరచూ చెబుతోంది. టిబెట్‌లో అనుసరించే మతపరమైన ఆచారాలపై కఠినమైన నియంత్రణను కొనసాగిస్తోంది.

## బిహార్ గూండాల రాజ్యంగా మారిపోయింది



**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. బిహార్ రాజధాని పట్నాలో ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా హత్యపై రాహుల్ మాట్లాడుతూ.. నీతీష్ కుమార్ ప్రభుత్వం రాష్ట్రాన్ని గూండాల రాజ్యంగా మార్చిందని దుయ్యబట్టారు. నేడు బిహార్ దోపిడీ, కాల్పులు, హత్యల నీడలో నివసిస్తోందని.. రాష్ట్రంలో నేరాలు జరగడమనేది సాధారణంగా మారిపోయిందన్నారు. వీటిని నిర్మూలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర పౌరులను రక్షించలేని పార్టీకి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలెవరూ ఓటువేయొద్దని విజ్ఞప్తి చేశారు. దారుణాలు, దోపిడీలను పూర్తిగా నిర్మూలించి, పురోగతి వైపు అడుగులు వేసే సమయం బిహార్‌కు వచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వేసే ఓట్లు కేవలం ప్రభుత్వాన్ని మార్చడానికే కాక.. రాష్ట్రాన్ని రక్షించడానికి ఉపయోగపడతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పట్నాలో గాంధీ మైదాన్ ఠాణా పరిధిలోని రాంగులాం చౌక్ పనాష్ హోటల్ సమీపంలో గోపాల్ ఖేమ్కా దారుణ హత్యకు గురయ్యారు. శుక్రవారం రాత్రి 11.40 గంటల సమయంలో తన ఇంటికి చేరుకున్న ఆయన కారు దిగుతుండగా బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో అతడు మృతి చెందాడు. ఈ ఘటన బిహార్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. దీనిపై ఆర్జేడీ చీఫ్ తేజస్వి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోపాల్ ఖేమ్కాను దుండగులు పట్నా నడిబొడ్డున హత్య చేస్తే.. అక్కడికి పోలీసులు రావడానికి రెండు గంటల సమయం పట్టిందని పేర్కొన్నారు. ఆరేళ్ల క్రితం వ్యాపారవేత్త కుమారుడిని ఇదే విధంగా హత్య చేస్తే.. ఇప్పటికీ ఆ హంతకులను అరెస్టు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## హిమాచల్‌లో 75 మరణాలు



**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక, హిమాచల్‌లోని మండి జిల్లాలో భారీ వర్షాల కారణంగా మరణాల వారి సంఖ్య 75కు చేరుకుంది. మరోవైపు.. పలు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ విధించింది. హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క రోజులో 115–204 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. 204 మిల్లీ మీటర్లు అతి తీవ్ర వర్షపాతం కిందకు వస్తుంది. దీంతో, రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై కొండచరియలు విరిగిపడ్డాయి. దాదాపు 240 రహదారులపై రాకపోకలు కష్టంగా మారినట్లు అధికారులు వెల్లడించారు. ఆకస్మిక వరదలు, కుంభవృష్టితో పరిస్థితి దారుణంగా మారింది. ఎడతెరిపిలేని వర్షం కారణంగా చాలా చోట్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. వీటిల్లో ఒక్క మండి జిల్లాలోనే 176 మార్గాలున్నాయి.

**రెడ్ అలర్ట్ జారీ..**

హిమాచల్ ప్రదేశ్‌లోని కంగ్రా, సిర్మౌర్, మండి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ విధించింది. అలాగే, రానున్న 24 గంటల్లో చంబా, కంగ్రా, మండి, శిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో మెరుపు వరదలు రావొచ్చని హెచ్చరించింది. ఉనా, బిలాస్‌పుర్, హమిర్‌పుర్, చంబా, శిమ్లా, కుల్లు జిల్లాలో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. చాలా చోట్ల కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందన్నారు. బలహీనమైన నిర్మాణాల్లో ప్రజలను ఉండొద్దని హెచ్చరించారు. మరోవైపు.. సహాయక చర్యల్లో ఐటీబీపీ దళాలు పాల్గొంటున్నాయి.

## టెక్సాస్‌లో వరదలు..

## 51 మంది మృతి.. పలువురు గల్లంతు

అగ్ర రాజ్యం అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అక్కడి నదులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షాలు, వరదల వల్ల 51 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 15 మంది చిన్నారులు ఉన్నారు. వరదల్లో చిక్కుకున్న 200 మందికిపైగా పౌరులను సహాయక బృందాలు రక్షించాయి. మరోవైపు కెర్ కౌంటీలోని గ్వాడలూప్ నది ఉప్పొంగి సమీపంలోని మిస్టిక్ క్యాంప్ వేసవి శిక్షణా శిబిరాన్ని ముంచెత్తింది. దాంతో ఆ శిబిరంలోని 23 మంది అమ్మాయిలు గల్లంతయ్యారు. వారి కోసం రెస్క్యూ టీమ్స్ తీవ్రంగా గాలిస్తున్నారు.

## బ్యాంక్ ఆఫ్ లండన్ పక్కనే..

## చైనా గూఢచర్య కేంద్రం..!



**ఇంటర్నెట్‌డెస్క్:** లండన్‌లో చైనా నిర్మించ తలపెట్టిన భారీ దౌత్యకార్యాలయం ఇప్పుడు యూకేకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ విషయాన్ని డెయిలీ మెయిల్ పత్రిక కథనంలో పేర్కొంది. టవర్ లండన్ సమీపంలోని రాయల్ మింట్ వద్ద ఇది ఉండటమే దీనికి కారణం. గతంలో యూకే నిఘా సంస్థ ఎంఐ5, స్కాట్లాండ్ యార్డ్ హెచ్చరించడంతో చైనా కార్యాలయానికి అనుమతులు నిలిపివేశారు. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. సున్నితమైన ఫైనాన్షియల్ సెంటర్ సమీపంలో చైనా దౌత్యకార్యాలయం నిర్మించడంపై బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా ప్రధాన మంత్రి కార్యాలయానికి అభ్యంతరాలను పంపింది. చైనా దౌత్యకార్యాలయ స్థలం అత్యంత సమీపంలోనే మూడు భారీ డేటా సెంటర్లు, స్టాక్ ఎక్స్ఛేంజి కూడా ఉన్నాయి. చైనా చేపట్టిన నిర్మాణంలో బేస్‌మెంట్ సూట్లు, సొరంగం ఉన్నట్లు కూడా గతేడాది వార్తలొచ్చాయి. గూఢచర్యం కోసం అవసరమైన నిర్మాణాలు చేస్తోందని డెయిలీ మెయిల్ వెల్లడించింది. ఈ భవనంలోని కల్చరల్ ఎక్స్ఛేంజి విభాగాన్ని మాత్రం యూకే అధికారుల తనిఖీ నుంచి మినహాయించాలని చైనా అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా గూఢచర్యం కోసం వాడే వాటిని కల్చరల్ ఇంట్రెస్ట్స్, ఎక్స్ఛేంజిగా పేర్కొంటారని అమెరికాకు చెందిన మాజీ సెక్యూరిటీ అధికారి వెల్లడించారు.

**ఏమిటీ మెగా ఎంబసీ..**

2018లో బ్రిటన్ రాయల్ మింట్‌కు చెందిన 5.4 ఎకరాల భూమిని చైనా కొనుగోలు చేసింది. 1809–1967 మధ్యలో బ్రిటన్ రాయల్ మింట్‌లో ఇది భాగమే. అంతకు ముందు బ్లాక్ డెత్‌ప్లేగు సమాధులు ఇక్కడున్నాయి. రాయల్ నేవీ కూడా కొన్నాళ్లు ఈ స్థలాన్ని వినియోగించుకొంది. ఇది టవర్ ఆఫ్ లండన్‌కు అత్యంత సమీపంలోనే ఉంది. బ్రిటన్ రాజకుటుంబం ఈ ప్రదేశాన్ని రియల్ ఎస్టేట్ డెవలపర్లకు విక్రయించింది. దీంతో చైనా కొనుగోలు చేయడం తేలికైంది. దీనిని ఐరోపాలోనే అతిపెద్ద దౌత్యకార్యాలయంగా నిర్మించాలని బీజింగ్ నిర్ణయించింది. ఇందులో 225 ఇళ్లు, కల్చరల్ ఎక్స్ఛేంజి భవనం కూడా ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది. వాషింగ్టన్ డీసీలోని దౌత్యకార్యాలయం కంటే ఇది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. కొన్ని నెలల క్రితం చైనా దౌత్యకార్యాలయ నిర్మాణంపై ఆందోళనలు కూడా జరిగాయి.

మా కలం - సామాన్యుడి బలం
RNI No: APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పెరుగుతున్న సిజేరియన్లు

-మొదటిపేజీ తరువాయి

వస్తున్న వైద్యులు, సిబ్బందికి సాధారణ ప్రసవాలు చేయడంలో నైపుణ్యం కొరవడుతోంది. గర్భిణులు, వారి సహాయకుల్లో ధైర్యం నింపి సాధారణ ప్రసవాల దిశగా అవగాహన కల్పించే ప్రయత్నమూ చేయట్లేదు. ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసూతి, శిశు , మత్తు వైద్యనిపుణుల కొరత ఉంది. కొందరు డాక్టర్లు సహజ ప్రసవంలో ఉండే రిస్క్ తీసుకోలేక కేసులు రిఫర్ చేస్తున్నారు. చివరి నిమిషంలో వెళ్తే సిజేరియన్ తప్పట్లేదు.

సహజ ప్రసవాలంటే భయం, మంచి ముహూర్తంలో బిడ్డను కని వారి తలరాతలు మార్చేయాలన్న విపరీత పోకడలూ ఇందుకు కారణమవుతున్నాయి. అలాగే ప్రస్తుతం కొందరు వృత్తి, ఉద్యోగ వ్యాపకాల్లో పడిపోయి వయసు మీరిన తర్వాత పిల్లలను కనాలన్న ఆలోచనకు రావడంతో ఆరోగ్య సమస్యలు సాధారణ ప్రసవాలకు ప్రతికూలంగా మారుతున్నాయి.

తొలి అడుగు తడబడుతోంది : అమ్మదనాన్ని ఆస్వాదించే తొలి అడుగు తడబడుతోంది. ముందే ఆసుపత్రిలో చేరి, నొప్పి బాధ తెలియకుండానే ప్రసవం చేయించుకునేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అత్యవసర పరిస్థితుల్లో తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడేందుకు సిజేరియన్ చేయాల్సి ఉన్నా, చాలా సందర్భాల్లో అవసరం లేకున్నా కడుపు కోసి బిడ్డను బయటకు తీస్తున్నారు. దీంతో రక్తస్రావం, ఎలర్జీ, ఇన్ఫెక్షన్, శక్తి సన్నగిల్లడం లాంటి సమస్యలు, గర్భసంచి తొలగించే పరిస్థితీ ఎదురవుతోంది. బిడ్డల్లోనూ శ్వాసకోశ, ఇతరత్రా దీర్ఘకాలిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రపంచ ఆరోగ్యసంస్థ మార్గదర్శకాల ప్రకారం సిజేరియన్లు 10–15 శాతానికి మించకూడదు. ఆంధ్రప్రదేశ్ ఆ గీతను ఎప్పుడో దాటేసింది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే–5 గణాంకాల ప్రకారం 2019–2021లో దేశంలో అత్యధిక సిజేరియన్లు జరుగుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 42.44 శాతంతో మూడోస్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో తెలంగాణ (60.7 శాతం), తమిళనాడు (44.94 శాతం) ఉన్నాయి. తాజాగా ఏపీలో పరిస్థితి పరిశీలిస్తే ఇది 50 శాతానికి దాటేసింది.

ఎక్కవగా ఆ జిల్లాలోనే : రాష్ట్రంలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మే వరకు గణాంకాలు పరిశీలిస్తే మొత్తం ప్రసవాల్లో 53.03 శాతం సి–సెక్షన్ డెలివరీలు ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ వైద్యశాలల్లో 39.93 శాతం, ప్రైవేట్ ఆసుపత్రుల్లో 63.85 శాతం జరిగాయి. సిజేరియన్లు 50 శాతం దాటిన జిల్లాలు ఏపీలో 17 ఉన్నాయి. అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 8.49 శాతం సిజేరియన్లు జరిగితే అత్యధికంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 75 శాతం జరిగాయి. 'సాధారణ ప్రసవాలే తల్లీబిడ్డల ఆరోగ్యానికి మంచిది. తల్లులు త్వరగా కోలుకుంటారు. తల్లి పాలు, బ్యాక్టీరియా (గట్ మైక్రోబియం) బిడ్డకు చేరి వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. సిజేరియన్ ప్రసవాల్లో తల్లి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఇన్ఫెక్షన్, రక్తస్రావం లాంటి సమస్యలకూ ఆస్కారం ఉంది. భవిష్యత్తులో గర్భం దాల్చాలన్నా సమస్యలు తలెత్తుతాయి. చాలామందిలో తొలిసారి గర్భం దాల్చడం ఆలస్యమవుతోంది. గర్భిణుల్లో ప్రసవ సమయంలో నొప్పులు ఎక్కువనే భయం పోగొట్టాలి. అయినవారి సంరక్షణ, నిరంతర వైద్యసేవలు, సూచనలు తప్పనిసరి. ఆసుపత్రులకు వచ్చే గర్భిణుల్లో అవగాహన కల్పించి మానసిక స్థైర్యం నింపితే సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించవచ్చని' విజయవాడలోని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మీ శిరీష శాఖమూరి తెలిపారు.

# నాగబాబుకు పదవీ యోగ్యం లేనట్టేనా



**విజయవాడ :** జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. ఆయనకు మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. అంతకు ముందయితే నాగబాబుకు శాఖలను కేటాయిస్తూ కూడా పెద్దయెత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పటి వరకూ నాగబాబుకు మంత్రిపదవి ఊసే ఇప్పుడు వినపడటకపోవడం వెనక అనేక కారణాలున్నాయని అంటున్నారు. ఎమ్మెల్సీ అయిన వెంటనే నాగబాబును మంత్రి పదవిలోకి తీసుకుంటామని స్వయంగా పవన్ కల్యాణ్ తో పాటు చంద్రబాబు నాయుడు కూడా మీడియా చిట్ చాట్ లో ప్రకటించడంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమనుకున్నారు. కానీ తర్వాత ఇటు చంద్రబాబు, అటు పవన్ కల్యాణ్ లు ఇద్దరూ ఈ విషయంలో కొంత ఆలోచనలో పడినట్లు సమాచారం.నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తారని ప్రచారం కూడా జరిగింది. నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల ప్లస్ లు, మైనస్ లు బేరీజు వేసుకుంటే తీసుకోకపోవడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో ఇంకా ఒక పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిలో నాగబాబు కంటే వేరు వారికి ఇస్తే రాజకీయంగా కొంత ప్రయోజనం చేకూరుతుందని చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ భావించినట్లు తెలిసింది. నిజానికి నాగబాబుకు సామాజికవర్గం కూడా శాపంగా మారింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు ఉన్నారు. అందులో నాదెండ్ల మనోహర్ మినహాయిస్తే మిగిలిన ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారు. నాగబాబుకు కూడా పదవి ఇస్తే నలుగురిలో ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవులు ఇచ్చినట్లవుతుంది. కాపుల్లో అసంతృప్తి... అలాగే తెలుగుదేశం పార్టీలో నూ కాపు సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి టీడీపీ కూడా మంత్రి పదవులు ఇచ్చింది. పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు కూడా కేబినెట్ లో ఉండటంతో ఎక్కువ మంది కాపులకు కేబినెట్ లో అవకాశం ఇచ్చినట్లవుతుందన్న భావన కలుగుతుందని చంద్రబాబు నాయుడు కూడా పవన్ తో చెప్పినట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీలోనూ కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అనేక మంది మంత్రి పదవి కోసంఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో నాగబాబును మంత్రివర్గంలో తీసుకుంటే కాపు సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఒకింత అసంతృప్తికి లోనయ్యే అవకాశముందన్న అంచనాలు కూడా మంత్రిపదవి దక్కకపోవడానికి కారణంగా చెబుతున్నారు. రాజకీయ నేత కాకపోవడంతో... నాగబాబు రాజకీయ నేత కాదు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశం లేదు. ప్రజల్లో నేరుగా గెలిచింది లేదు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీలకు చంద్రబాబు మంత్రివర్గంలో చోటు కల్పించలేదు. ఎమ్మెల్సీగా ఒకరికి అవకాశమిస్తే వారి నుంచి కూడా డిమాండ్ అధికమవుతుందని అంటున్నారు. సినిమా నటుడిగా ప్రజల్లోకి పెద్దగా తిరగలేని నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని భావించి చంద్రబాబు పవన్ కల్యాణ్ కు నచ్చ చెప్పి అంగీకరింప చేసినట్లుతెలిసింది. మంత్రి పదవి ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతోనే నాగబాబు కూడా ఎమ్మెల్సీ పదవి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా కనిపించకపోవడానికి కారణమిదేనని అంటున్నారు. మొత్తం మీద నాగబాబుకు మంత్రి పదవి దక్కడం ఇప్పట్లో లేనట్లే కనిపిస్తుంది.

# వ్యవసాయ కూలీ రాత మార్చిన డైమండ్



**కర్నూలు :** కంటికి కనిపించని ఆశతో.. మట్టిలో మెరిసే ఆ వజ్రం కోసం వెతుకుతూ ఎంతో మంది ఇక్కడకు వస్తుంటారు. వజ్రాల కోసం రేయింబవళ్లు గాలిస్తుంటారు. కానీ ముందే అనుకున్నట్లు మనకంటూ రాసుంటే.. అదే మన ఒళ్లో వచ్చి వాలుతుందని. అలా ఎంతో మంది వజ్రాల కోసం వేట సాగిస్తున్నా దొరకని వజ్రం.. ఓ కూలీకి దొరికింది. దీంతో ఆ కూలీ రాత మారబోతోంది. తొలకరి వర్షాలు ప్రారంభమైన తర్వాత కర్నూలులో వజ్రాలవేట ప్రారంభమవుతుంది. కొంత మంది అదృష్టవంతులకు వజ్రాలు దొరుకుతూ ఉంటాయి. ఇలా అదృష్టం ఓ మహిళా వ్యవసాయ కూలీని వరించింది. కర్నూలు జిల్లాలోని తుగ్గలి మండలంలోని పెండెగల్లు గ్రామంలో ఒక మహిళా వ్యవసాయ కూలీకి 15 క్యారెట్ల వజ్రం దొరికినట్లుత ?లుస్తోంది. కర్నూలు జిల్లాలో, ముఖ్యంగా తుగ్గలి మరియు వజ్రకరూర్ ప్రాంతాల్లో, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వజ్రాల కోసం పొలాల్లో వెతకడం సాధారణం. ఈ ప్రాంతం వజ్రాల నిక్షేపాలకు ప్రసిద్ధి చెందింది, అదృష్టం కలిసొస్తే జీవితం మారిపోతుందనే ఆశతో స్థానికులు ఈ వేటలో పాల్గొంటారు.ఈ వజ్రాన్ని కొనుగోలు చేసేందుకు ఓ వ్యాపారి పది లక్షలు ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. కానీ దాని విలువ యాభై లక్షలు ఉంటుందన్న కారణంగా ఆ వ్యవసాయకూలీ కుటుంబం అమ్మకం జరపలేదు. 15 క్యారెట్ల వజ్రం చాలా ఖరీదైనది. 15 క్యారెట్ల వజ్రం అనేది చాలా పెద్ద పరిమాణంలో ఉంటుంది. సాధారణంగా, అంతర్జాతీయ మార్కెట్లో ఒక క్యారెట్ వజ్రం ధర ๋1,000 నుంచి ๋20,000 (సుమారు రూ. 85,000 నుంచి రూ. 17 లక్షలు) వరకు ఉంటుంది, ఇది నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. 15 క్యారెట్ల వజ్రం, మంచి నాణ్యత కలిగి ఉంటే, దాని విలువ సుమారు ๋15,000 నుంచి ๋300,000 (రూ. 12.75 లక్షలు నుంచి రూ. 2.55 కోట్లు) లేదా అంతకంటే ఎక్కువ లభించే అవకాశం ఉంది. పొలం పనులు చేస్తున్న ఓ మహిళా కూలీకి 15 క్యారెట్ల బరువైన వజ్రం దొరికింది. పొలం పనులు చేస్తున్న సమయంలో మట్టిలో మెరుస్తూ ఓ రాయి కనిపించింది. ఏంటా అని చూస్తే.. అది వజ్రం. దీంత ఆ కూలీ పంట పండింది. వజ్రం దొరికిన విషయం తెలిసీ.. ఈ వజ్రం కోసం అప్పుడే బేరసారాలు కూడా మొదలైనట్లు సమాచారం. అయితే బేరం కుదరకపోవటంతో ఆ కూలీ.. వ్యాపారికి అమ్మకుండా వజ్రాన్ని తన వద్దే ఉంచుకున్నట్లు తెలిసింది. వ్యాపారి వజ్రాన్ని రూ.10 లక్షలకు ఇవ్వాలని కోరితే.. ఆ కూలీ రూ.50 లక్షలు చెప్తున్నట్లు తెలిసింది. ఈ వార్త ఇప్పుడు తుగ్గలి మండలంలో హాట్ టాపిక్గా మారింది.మధ్యప్రదేశ్లోని పన్నా జిల్లాలో 2.69 క్యారెట్ల వజ్రం రూ. 50 లక్షలకు అమ్ముడుపోయిన సందర్భం ఉంది. 15 క్యారెట్ల వజ్రం, సమాన నాణ్యత ఉన్నట్లయితే, దాని విలువ రూ. 2–5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. అయితే కర్నూలులో వ్యవసాయకూలీకి లభించిన 15 క్యారెట్ల వజ్రం ఖచ్చితమైన నాణ్యత, రంగు అధికారిక సమాచారం లేదు కాబట్టి ఖచ్చితమైన విలువ అంచనా వేయడం కష్టమే. వారికి ఈ అంశాలపై అవగాహన ఉండదు కాబట్టి స్థానిక వ్యాపారులకే ఇచ్చే అవకాశం ఉంది. ఒక్క వజ్రం కనుగొనడం వల్ల కూలీలు లేదా రైతుల జీవితాలు ఆర్థికంగా మారిపోతాయి. కర్నూలు ప్రాంతంలో కనుగొనబడే వజ్రాలు వాటి నాణ్యతను బట్టి విలువైనవిగా ఉంటాయి. 15 క్యారెట్ల వజ్రం అనేది అసాధారణమైన పరిమాణం అని చెబుతున్నారు. వజ్రాలు దొరికితే చాలు.. జీవితం మారిపోతుదని కూలీలు అనుకుంటారు. అందుకే ఎక్కువ మంది వర్షాకాలంలో ఇతర పనులు వదిలేసి.. వజ్రాల వేట ప్రారంభిస్తారు. మొత్తం జల్లెడ పడతారు. గతంలో పలువురికి ఇలా వజ్రాలు దొరికాయి. వారి జీవితాల్లో ఆర్థిక కష్టాలు తొలగిపోయాయి.

## 9న చిత్తూరు జిల్లాకు వైఎస్ జగన్.. కూటమి సర్కార్‌లో అలజడి

చిత్తూరు జిల్లా: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చూస్తే సీఎం చంద్రబాబుకు వణుకుపుడుతోంది. వైఎస్ జగన్ ఈ నెల 9న బంగారుపాళెం మామిడి రైతులను పరామర్శించనున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో అలజడి రేగుతోంది. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులు కష్టాలు పడుతున్నారు. రైతులను జ్యూస్ ఫ్యాక్టరీలు దోచుకుంటున్నాయి. కిలో 3 నుంచి 4 రూపాయలకు కొనుగోలు చేస్తూ.. నిలువు దోపిడీ చేస్తున్నాయి. ఈ నెల 9న వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ప్రభుత్వంలో కదలిక వచ్చింది. కిలో ఆరు రూపాయలకు కొనేందుకు జైన్ జ్యూస్ ఫ్యాక్టరీ సిద్ధమైంది. వైఎస్సార్‌సీపీ హయాంలో కిలో 26 రూపాయలకు మామిడి అమ్మకాలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మామిడి ధర తగ్గిపోయింది. జ్యూస్ ఫ్యాక్టరీలు వద్ద క్యూలైన్‌లో టోకెన్లు ఇచ్చి తక్కువ ధరకే దోచుకుంటున్నాయి. చాలా చోట్ల 3 నుంచి 4 రూపాయలకే జ్యూస్ ఫ్యాక్టరీలు దోచుకుంటున్నాయి.

**వైఎస్ జగన్ పర్యటన ఇలా..**

ఈనెల 9న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బెంగళూరు నుంచి రోడ్డు మార్గంలో కోలారు, ముళబాగిళు, ఏపీ బోర్డర్ గంగ్రాజుపల్లి, నాలుగు రోడ్లు, పలమనేరు బైపాస్ మీదుగా బంగారుపాళెంకు చేరుకుంటారు.

## ఆ సామాజిక వర్గం వారికి బీసీ డి ధృవీకరణ పత్రాలు జారీకి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

పాటు కృష్ణా జిల్లాలో మాత్రమే నగరాలకు బీసీ–డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నారని ఈ ప్రతినిధి బృందం మంత్రి సవితని కలిసి సోదాహరణగా వివరించింది. అలాగే రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో సైతం ఈ సామాజిక వర్గానికి బీసీ – డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు అర్హత ఉన్నా ఈ ధృవీకరణ పత్రాలు జారీ చేయక పోవడం వల్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సైతం తమ సామాజిక వర్గం కోల్పోతుందని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలకు బీసీ – డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోనేందుకు అధికారులతో మాట్లాడతానని వారికి మంత్రి సవిత హామీ ఇచ్చారు.

## చంద్రబాబు పాలన చూసే రాష్ట్రానికి పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. తెదేపా ఎమ్మెల్యేలు, నేతలకు ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారని మంత్రి చెప్పారు. వైకాపా హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తమ ప్రభుత్వం చెల్లిస్తుందని.. దీర్ఘకాలికంగా వదిలేసిన సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటుందని కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తుందని.. ఈ విషయాన్ని ధైర్యంగా చెబుతున్నామన్నారు. పారిశ్రామిక పార్కుల్లో పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటున్నామని చెప్పారు.

## 'అప్పుడు ఊగిపోయారు.. మరి ఇప్పుడేమైంది చంద్రబాబూ?'



తిరుపతి: ఎన్నికలకు ముందు 143 అబద్ధపు హామీలిచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. చంద్రబాబు, పవన్‌లు కలిసి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఈ రోజు(ఆదివారం, జూలై 06) నగరిలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా రోజా మాట్లాడారు. అమరావతిని దోచుకోవడానికి మాత్రమే అధికారాన్ని వినియోగించుకుంటు న్నారన్నారు. ఎన్నికలకు ముందు ఊగిపోతూ చంద్రబాబు మాట్లాడారని,, నేడు మహిళల పై అగాయుత్యాలు పెరిగిపోతున్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు రోజా. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రశ్నించేందుకకే ఉన్నానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమయ్యారని రోజా ప్రశ్నించారు. చంద్రబాబు సొంత జిల్లాలో మామిడి రైతులు అవస్థలు పడుతుంటే.. అది ఆయనకు తెలియదా? అని నిలదీశారు రోజా. ఒకవేళ రైతుల సమస్యలు తెలియకుంటే సీఎం పదవికి రాజీనామా చేయడం మంచిదన్నారు. చిత్తూరు జిల్లాలో కిలోమీటర్ల మేర మామిడి రైతు రాత్రి, పగలు అనేది తేడా లేకుండా ఎదురుచూస్తున్నాడని, వారికి మాత్రం పర్మిట్లు ఇవ్వడం లేదని విమర్శించారు.

## సీఎం చంద్రబాబు 10న కొత్తచెరువు పర్యటన

-మొదటిపేజీ తరువాయి



పాల్గొనే అవకాశం ఉంది. సదరు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఎస్.ఓ.పి. ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఆ మేరకు విధులను కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ఎస్పీ శ్రీమతి వి.రత్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ పరంగా చేపట్టే ప్రతిష్టమైన పందోబస్తు ఏర్పాట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు తెలియజేశారు. అనంతరం జేసి అభిషేక్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ జడ్పి బాలురు, బాలికల పాఠశాలలు, శ్రీ సత్య సాయి ప్రభుత్వ జూనియర్ కాలేజి..లలోని తరగతి గదులు, ప్రాంగణంలోని మైదానంను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు జారీచేశారు.

అంతకు ముందు వారు పుట్టపర్తి విమానాశ్రయంను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కె.ఆర్. ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి, ధర్మవరం ఆర్డీవోలు సువర్ణ, మహేష్, డీఎస్పీ విజయ్ కుమార్,డీఆర్డీఏ పిడి నరసయ్య, సిపివో విజయకుమార్, డీఈవో కిష్టప్ప, జిఎస్ డబ్ల్యు ఎస్ సుధాకర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వంశీకృష్ణ రెడ్డి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజు, డిపివో సమత, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్, ఎస్ ఎస్ ఏ పీవో దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కురుగొండ్ల రామకృష్ణ





**వెంకటగిరి జూలై:6, స్వర్ణసాగరం**

వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణములోని 11వ వార్డ్, రాణిపేట నందు పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ NDA కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్ల రామకృష్ణ ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడిసూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్లసీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న కురుగొండ్ల రామకృష్ణఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమె ంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, tnsf కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారద సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 9వ అఖిలభారత సమ్మెను జయప్రదం



## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శ దాసరి జనార్ధన్

**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ**

తొమ్మిదన తేదీన అఖిలభారత స్థాయిలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం బుచ్చినాయుడు కండ్రిగ మండలం కుక్కం భాకం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు నలుగురి రమణయ్య లు మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీన అఖిలభారత స్థాయిలో కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెలో వ్యవసాయ కార్మిక సంఘం కూడా మద్దతు తెలియజేస్తూ ఉపాధి హామీ చట్టం ద్వారా కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయల వేతనం కల్పించాలని, బడ్జెట్లో నిధులు పెంచాలని, రైతులకు గిట్టుబాటు ధరకు చట్టం చేయాలని, కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పాత పద్ధతిలో కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి ?20,000 తక్షణమే రిలీజ్ చేయాలని తదితర డిమాండ్లతో జరుగుతున్న సమ్మెలో వ్యవసాయ కూలీలు, రైతులు కార్మికులు, పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుక్కం భాకం గ్రామ కమిటీ అధ్యక్షులు జే కే రమణయ్య ప్రధాన కార్యదర్శి కృష్ణమ్మ కార్యవర్గ సభ్యులు సుజాత మల్లేశ్వరి మునెమ్మయ్య సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక మొహారం

## కురవి మండలం హట్యా తండాలో ఘనంగా మొహరం వేడుకలు

## భక్తిశ్రద్ధలతో పేర్ల ఊరేగింపులో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబెర్ మాలోత్ నెహ్రూ నాయక్

**స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 06**




మోహార్రం అనగానే అందరి మదిలో ముస్లింల పండగానే భావన ఉంటుంది. ఈ తండాలలో సంస్కృతి భిన్నంగా ఉంది మోహార్రం ఉత్సవాలకు తండానే వేదికగా ఉండడం విశేషం తమకు ముఖ్యమైన దసరా దీపావళి పండుగలను జరుపుకునే గిరిజనులు అంతే ఉత్సాహంగా ఆనందంగా ముస్లింల మోహార్ర (పీర్ల) పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటూ మతసామరస్యాన్ని నిలువుద్దంగా నిలుస్తూ అని వర్గాలు ప్రజలు దృష్టిని ఆకర్షిస్తుంది. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం ఉప్పరగూడెం గ్రామ శివారు హట్యా తండా వాసులైన గిరిజనులు భిన్నత్వంలో ఏకత్వం భారతదేశం ప్రత్యేక లక్షణామని ఈ తండాలో జరుగుతున్న మోహార్రం పీర్ల పండగ మత సామ్రాజ్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇక్కడ రాముడు అల్లా బేధం లేదు కులమతాలకు అతీతంగా జాతీయ సమైక్యతను చాటుతున్నారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా జరిగే మోహర్రం జాతరకు ముస్లింలు ఎవరూ లేకున్నా గిరిజనులే ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నెలవంకను చూసిన రోజు నుంచి పీర్ల ను నిలబెట్టి 11 రోజులపాటు మోహార్ర పండుగను జరుపుకుంటారు. కొలువుదీరిన పీర్లను వివిధ రకాల పేర్లతో ఆరాధిస్తున్నారు. సవారి వద్ద గిరిజనులు పూజలు ఉండటం విశేషం పీర్ల డోలాలను భద్రపరిచే సవారి శాశ్వత కట్టడం ఉండడం ప్రత్యేకం

# జగనన్న పర్యటన విజయవంతం చేయాలి...




## - పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్

**పూతలపట్టు స్వర్ణ సాగరం జూలై 6**

పూతలపట్టు మండలం , పి .కొత్తకోట పంచాయతీ ,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కళ్యాణ మండపంలో జరిగిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ఈ నెల 9వ తేదీ బుధవారం చేపట్టనున్న మామిడి కాయల రైతులకు, గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులకు న్యాయం చేయడం కోసం జగనన్న పర్యటనను విజయవ ంతం చేయాలని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కలసికట్టుగా రావా లని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ గారు పిలుపునిచ్చారు . మామిడికాయల రైతులకు అండగా నిలవాలని జగన్ మోహన్ రెడ్డి గారు సంకల్పించారని ఆయన తెలిపారు. జగనన్న రాకకు కూటమి ప్రభుత్వం హెలిపాడ్ నిర్మాణానికి , రావడానికి అనుమతి ఇవ్వలేని కారణంగా రోడ్డు మార్గం ద్వారా వస్తున్నారని తెలిపారు... ప్రతి ఒక్క కార్యకర్త ,ప్రతి పంచాయతీ నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు అలాగే పూతలపట్టు నియోజకవర్గం, పూతలపట్టు మండలం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రెడ్డప్ప గారు జగనన్న పర్యటన వివరాలను వివరిస్తూ జగనన్న బెంగళూరు నుంచి బయల్దేరి నేరుగా చిత్తూరు హైవే మీదుగా రోడ్డు మార్గం లో బంగారుపాళ్యం రానున్నారని వివరించారు. అలాగే జడ్పిటిసి దేవిక గారు పలువురు వక్తలు జగనన్న పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి పలు సూచనలు చేశారు. డాక్టర్ సునీల్ కుమార్ సూచించినట్టు వైయస్సార్సీపి నాయకురాలు శ్రీమతి పూతలపట్టు గౌహతి సుబ్బారెడ్డి గారు జగనన్న వస్తున్నాడహో అని మంగళవారం వారపు సంత రోజు నియమ, నిబంధనలకు లోబడి దండోరా వేయాలని తెలిపారు .పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు మోహన్ రెడ్డి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ ద్వారకానాథ్ రెడ్డి సర్పంచి జై చంద్రా రెడ్డి సీనియర్ నాయకులు రాజరత్నం రెడ్డి అమర్నాథ్ రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు జై చంద్ర రెడ్డి మండల వైఎస్ఆర్సిపి ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు వెంకటరమణ మండల దళిత నాయకులు రామ్మూర్తి షణ్ముగం నాగరాజా మురగయ్య బాలాజీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి కుటుంబం, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నేరాల నియంత్రణ కోసం పోలీస్ సిబ్బంది పట్టణంలో వాహనాలు చెకింగ్



**వెంకటగిరి జూలై:6,స్వర్ణసాగరం**

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం ఎన్టీఆర్ కాలనీ నందు నేరాల నియంత్రణ కోసం పోలీస్ సిబ్బంది కా ర్డెన్స్ సెర్చ్ నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా సర్కిల్ పో ర్స్ తో అందరూ ఎస్ఐలతో ఈ కారడెన్స్ సెర్చ్ నిర్వహించడం అయినది ఇందులో భాగంగా కొత్త వ్యక్తులు వచ్చి అసంఘిక కార్యక్రమాలు చేస్తారని ఈ కార్టూన్స్ సెర్చ్ లో 16 మోటార్ వెహికల్స్ సరైన పత్రాలు లేనటువంటి వాహనాలను చీజ్ చేయటం జరిగినది ఈ కార్టూన్స్ సెర్చ్ రెగ్యులర్ ప్రాసెస్ ప్రతివారం కూడా ఏదో ఒక ప్రాంతంలో రెండమ్ చెక్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వి రమణ, సబ్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, బాలయ్యపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గోపి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో కాలువపై పరిచిన నాపరాళ్ళు



**వెంకటాచలం స్వర్ణ సాగరం జూలై 6**

మండలంలోని సర్వేపల్లి గ్రామంలో ఆదివారం మొహరం పండుగ పురస్కరించుకొని పారిశుద్ధ్య పనులలో భాగంగా సైడ్ కాలువపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సొంత నిధులతో నాపరాళ్ళు పరిచారు. పీర్ల సావిడి వద్ద కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుగు వాసనతో ఉండడంతో ముస్లిం భక్తుల కోరిక మేరకు కాలువలోని వ్యర్థాలను తొలగించి నాపరాళ్లను పరిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారా సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 117 పంచాయతీలలో ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు తమ పార్టీ ముందుంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు పినిశెట్టి మల్లికార్జున్ఎస్ శ్రీహరి మణిరహీం చిన్న తదితరులు పాల్గొన్నారు

# ఏలూరు జిల్లా డిపిటిఓ శ్రీమతి ఎస్ కె షబ్నం జంగారెడ్డిగూడెం డిపో తనిఖీ చేసి డిపో సిబ్బంది

ఏలూరు జిల్లా డిపిటిఓ శ్రీమతి ఎస్ కె షబ్నం జంగారెడ్డిగూడెం డిపో తనిఖీ చేసి డిపో సిబ్బంది తో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం దృష్ట్యా పెరిగే రద్దీ కి తగ్గట్లుగా బస్సులు మెయింటైనన్స్ చెయ్యాలని, బ్రేక్ డౌన్స్ లేకుండా తాగు జాగ్రత్తలు తీసుకుని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సులు నడపాలని సూచించారు.జంగారెడ్డిగూడెం డిపో పరిధిలో గల కొయ్యలగూడెం, కామవరపుకోట మరియు పోలవరం బస్సు స్టాండ్ లను నిశితంగా పరిశీలించి జంగారెడ్డిగూడెం డిపో మేనేజర్ గారికి సూచనలు ఇవ్వడం 5న 6జరిగింది. డిపో లో ఈ రోజు మెయింటైనన్స్ చేసిన బస్ కి రోడ్ టెస్ట్ లో పాల్గొన్నారు.

# ఇందుకూరుపేటలో ప్రపంచ జూనోసిస్



**ఇందుకూరుపేట స్వర్ణసాగరం జూలై 6**

ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగాఆదివారం ఇందుకూరు పేట ప్రాంతీయ పశు వైద్యశాలలో సుమారు 32 పెంపుడు కుక్కలకు మరియు వీధి కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగినది మరియు జూనోటిక్ వ్యాధులు (పశువుల నుంచి మనుషలకు మనుషల నుంచి పశువులకు వచ్చే వ్యాధుల) గురించి రైతులకు అవగాహన కల్పించడం చేయడం జరిగినది ఇంకొక మూడు రోజులు ఉచితంగా రాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి మురళీకృష్ణ మరియు సిబ్బంది ఎల్ ఎస్ ఏ రాజేశ్వరి ఏ హెచ్ ఏ రమేష్ డిఇఓ శ్రీను వెటర్నరీ ట్రైనీ అల్తాఫ్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# టిడిపినియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా శంకర్ రెడ్డి

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రామ్ కోర్డినేటర్గా నియమితులైన నెలవాయి శంకర్ రెడ్డిని ఆదివారం టిడిపి బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. రాబోవు ఎన్నికలలో టిడిపికి కృషిచేసి విజయం వైపు తీసుకుని వెళ్లే బాధ్యత మాదేనని ఈ సందర్భంగా ఓటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లే బాధ్యత ప్రతి ఒక్క టీడీపీ నాయకులు పై ఉందని, మన నాయకుడిని మరలా ముఖ్యమంత్రి స్థాయిలోకి తీసుకొని వెళ్లడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనివారి ఈ కార్యక్రమంలో నెలవాయి టిడిపిఎ ంపీటీసీ మనోహర్ నాయుడు, మండల ఐటీడీపి కోఆర్డినేటర్ రమేష్, యూనిట్ ఇంచార్జ్ దామా మునేయ్య, పార్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అదిశేసయ్య పాల్గొన్నారు.

# తెలుగు భాషను పరిరక్షించండి



## జూలై 12, 13 చలో కర్నూల్ లో పరిరక్షణ సదస్సు

నెల్లూరు స్వర్ణసాగరం జూలై 6

తెలుగు భాషనుపరిరక్షించేందుకు కర్నూలులో జూలై 12. 13 ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి తెలుగు భాష పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం నెల్లూరు టౌన్ హాల్ కళావేదికపై నెల్లూరు జిల్లా రచయితల సంఘం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హిందీ.బెంగాల్. తమిళం.మలయాళం. మరాఠీ భాషలే మిగిలిపోయి మిగతా మాతృ భాషలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆ ప్రమాదాన్ని గుర్తించి తెలుగు భాషను పరిరక్షించేందుకు కర్నూల్లో ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రతి ఒక్కరు వెళ్లాలని ఆమె కోరారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని మండలి బుద్ధ ప్రసాద్. రాచ పాలెం చంద్రశేఖర్ రెడ్డి,విఠపు బాలసుబ్రమణ్యం,టీ జీ వెంకటేష్ వంటి ఎందరో ప్రముఖులు హాజరవుతున్నారు అన్నారు. తెలుగు భాషను పరిరక్షించేందుకు విద్యార్థులు. రచయితలు.కవులు కళాకారులు అందరూ ముందుకు రావాలన్నారు. అందుకు సంబంధించిన బ్రోచర్లు ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ అధ్యక్షత వహించాడు . ఈ కార్యక్రమంలో తన్నీరు శశికళ, ములుగు లక్ష్మి, మోహన్ రాజు. శ్రీమన్నారాయణ. టి. శ్రీనివాసులు, సయ్యద్ నజమ, డాక్టర్ ఉప్పు జయ భారతి, సందడి అరుణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా దాసరి నాని యాదవ్



స్వర్ణ సాగరం జూలై 06

మహబూబాబాద్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా దాసరి నాని యాదవ్ ను రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బొంత మురళి నియామక పత్రంను అందజేశారు. ఈ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, చేతుల మీదుగా ఆదివారం దాసరి నాని యాదవ్ కు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే అందరికి భవిష్యత్ లో మంచి స్థాయిలో ఉండే విధంగా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్,జిల్లా నాయకులు కాలం రవీందర్ రెడ్డి, ఆంగోతు వెంకన్న నాయక్, తాళ్లూరి హనుమ,యూత్ కాంగ్రెస్ నాయకులు బడేటి సాయి యాదవ్, జక్కుల సురేష్, ఆర్ వి రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ట్యూషన్ సెంటర్ ప్రారంభించిన జూలియన్ రాజు

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 06





మండలంలోని వెదుళ్ళ చెరువు ఎస్టి కాలనీ నందు ఆదివారం సాయంత్రం పద్మ మహిళ మండలి ఆధ్వర్యంలో పేద విద్యార్థి విద్యార్థులకు ఆదివారం ఉచిత ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించారు. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, రబ్బరు, ప్యాడు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్టు ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ ప్రైవేటుగా ట్యూషన్ కు వెళ్లలేని పేద విద్యార్థులకు పద్మ మహిళా మండలి వారి సహకారంతో ఏర్పాటు చేశామని అన్నారు. పేద విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించడంలో భాగంగా ఈ ట్యూషన్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇలాంటి ట్యూషన్లు ఉపయోగపడతాయని అన్నారు. ట్యూషన్ అధ్యాపకరాలు విద్యార్థులకు మంచిగా బోధించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ మహిళ మండలి సూపర్వైజర్ శ్రీనివాసులు, టీచర్ అపర్ణ, అంగన్వాడీ టీచర్ గంగాదేవి, మాజీ వార్డ్ మెంబర్ సుబ్రహ్మణ్యం, ప్రసాద్ పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం









## రూ 12 లక్షలతో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

## మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

## మాజీ ఎంపీ కు ఘన స్వాగతం

స్వర్ణసాగరం ఓజిలి, జూలై 06:

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ పేర్కొన్నారు. మండలంలోని భువనగిరి పాలెం లో సుజిత్ ఇన్ఫ్రా స్టోన్ క్రషర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బత్తల సుబ్బారెడ్డి, పెన్వర్ ప్రోడక్ట్ లిమిటెడ్ డైరెక్టర్ గంట మధు కృష్ణ ఇరువురు సహకారంతో రూ. 12 లక్షలతో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారు. ఈ వాటర్ ప్లాంట్ ను తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ఆదివారం ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ లో పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్విచ్ ఆన్ చేసి ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కలుషితమైన నీటిని ప్రజలు తాగకుండా స్వచ్ఛమైన నీటిని అందించేందుకు దాతలు ముందుకు రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. తమ సొంత నిధులతో ప్రజలకు త్రాగునీటి దాహార్తిని తీర్చేందుకు బత్తల సుబ్బారెడ్డి, గంట మధుకృష్ణ లు వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం తో వారిని అభినందించారు. గ్రామాల్లో దాతలు ముందుకు వచ్చి పంచాయతీలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు సమపాళ్లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నానని తెలియజ ేశారు. ఎన్నికల ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని తెలిపారు. నాయకులంతా తొలి ఏడాదిలో జరిగిన అభివృద్ధిని గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం చేయాలని చెప్పారు.

మాజీ ఎంపీ కు ఘన స్వాగతం

భువనగిరిపాలెం గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం కు సుజిత్ ఇన్ఫ్రా స్టోన్ క్రషర్స్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారెడ్డి, పెన్వర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ డైరెక్టర్ మధు కృష్ణా, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి విచ్చేసిన మాజీ ఎంపీ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులను శాలువాలు పూలమాలతో సత్కరించి గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్ర రెడ్డి, బట్లకనపూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు బచ్చల రవీందర్ రెడ్డి, తిరుపతి జిల్లా బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, ఎద్దుల ధనుంజయ రెడ్డి, కొండూరు ఈశ్వర్ రాజు, అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, కొండూరు పురుషోత్తమరాజు, దొమ్మరాజు మోహన్ రాజు, షేక్ రఫీ, షేక్ ఖలీల్ భాషా, అల్లా బక్షు, కార్తీక్ రాజు, అర్జున్ రాజు, కొండూరు శంకర్ రాజు, మల్లి మోహన్, మస్తానయ్య, ఎల్లంరాజు మధు రాజు, ప్రభాకర్ నాయుడు, కాటూరు కోటేశ్వరరావు, మన్మధరావు, వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 6

10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదగవే ఆదేశాల మేరకు సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ ఆవరణమునందు ఎన్సిసి క్యాడెట్ల సహకారంతో 70 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్ మండల విద్యాధికారి అబ్దుల్ హమీద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుని సి. మంజులవాణి, విశ్రాంత ఉపన్యాసకులు సత్యం రాజు, గతంలో ఇదే పాఠశాలలో ఎన్సిసి సెకండ్ ఆఫీసర్ గా పనిచేసి ప్రస్తుతం కెవిఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల నందు పనిచేస్తున్న సివి నాగరాజు,ఇదే పాఠశాల నందు గణిత శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఖాదర్ మస్తాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలను నాటారు. అంతేకాకుండా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ షరీఫ్, సభ్యులు సువర్ణ తదితరులు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గుండాల నరేంద్రబాబు మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా కేవిఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ వెంగళరావు నగర్ కు బదిలీపై వచ్చానని గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయులు కొన్ని మొక్కలను నాటారని అయినప్పటికీ ఈ పాఠశాల ఆవరణలో ఇంకనూ మరెన్నో మొక్కలను నాటి పెంచి పెద్ద చేయవలసిన అవసరాన్ని గుర్తించి సొంత నిధులతో రెండు ట్రాక్టర్ల సారవంతమైన పుట్ట మట్టిని తోలించి నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ సహకారంతో మినీ జెసిబిని వినియోగించి పాఠశాల ఆవరణ చౌడు భూమి కావడం తో గుంతలను తీయించి అందులో ఈ పుట్ట మట్టిని నింపి నేడు ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చూడడం జరిగిందని ఈ మొక్కలు అన్నిటిని కూడా ప్రముఖ సామాజిక సేవకులు మోపూరు భాస్కర్ నాయుడు సౌజన్యంతో సేకరించడం జరిగిందని నాటిన ప్రతి మొక్కను ఎన్సిసి క్యాడెట్లకు దత్తత ఇచ్చి వాటి సంరక్షణ బాధ్యతలను అప్పగించడం జరిగిందని, వర్షాకాలం కావడంతో ఈ కార్యక్రమానికి ఈరోజు శ్రీకారం చుట్టి మొక్కలను నాటవలసిన ఆవశ్యకత గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఎన్సిసి క్యాడెట్ల ఆధ్వర్యంలో తొలుత ర్యాలీ వెంగళరావు నగర్ పాఠశాల పరిసరాల్లో నిర్వహించడం జరిగింది.బాల్యం నుంచే పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గురించి పిల్లల్లో ఒక చైతన్యాన్ని ఒక స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెట్లను కొట్టివేయవద్దని అడవుల శాతం తగ్గినట్లయితే కరువు కాటకాలు సంభవిస్తాయని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలను విరివిగా నాటి పెంచి పెద్ద చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెట్లు తమ జీవిత కాలంలో ఎన్నో కోట్ల రూపాయల ప్రాణవాయువుని మనకు ఉచితంగా అందిస్తాయని మానవుని మనుగడకు చెట్లే ఆధారమని సర్వ ప్రాణికోటికి జీవనాధారం చెట్లేనని వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మొక్కలను నాటడం జరిగిందని అన్నారు. 2012 వ సంవత్సరం నుంచి ఎన్సిసి అధికారిగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి ఇతోధికంగా సమాజానికి తన వంతు సేవలను అందిస్తున్నానన్నారు.



# మన పినాకి సత్యాగ్రహ గాంధీ ఆశ్రమలో సర్వమత ప్రార్ధనలు



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 6

మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీజీ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముందుగా భయన.చిరంజీవి మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు, ఆశ్రమ స్థల దాత పోనక.కనకమ్మ విగ్రహానికి గాంధీ ఆశ్రమ కమిటీ సభ్యురాలు గంపల మంజుల పట్టు వస్త్రము మరియు నూలుమాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు మహాత్మా గాంధీ యొక్క జీవిత విశేషాల గురించి వివరించడం. కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్ స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులు పార్ధసారథి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్




స్థలం: శ్రీకాళహస్తి తేదీ: శనివారం సంవత్సరం: 2025–2026ప్రముఖ న్యాయవాది పసుపులేటి పార్థసారథి రోటరీ క్లబ్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక రోటరీ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ హరిణి రవీంద్రనాథ్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కార్యదర్శి: పి. సుధాకర్మాజీ రోటరీ సభ్యులు నూతన కమిటీ సభ్యులను పుష్పగుచ్చాలతో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా (మొహరం) పీర్ల పండుగ ముగింపు

## చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ్ పద్మావతి రెడ్డి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా జూలై / 06

అనేక శతాబ్దాలుగా "ఇస్లామిక్ సహచరులు"గా పిలువబడే సున్నీ ఇస్లామీయ పండితులు, తమ అనుచరులను ఇమామ్ హుస్సేన్,అతని కుటుంబ సభ్యులు,సహచరుల త్యాగాన్ని స్మరించుకునే కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రోత్సహిస్తూ ఉన్నారు.ఈ సందర్భాలలో వారు సలాహ్ (ప్రార్థన)లు నిర్వహించడమే కాకుండా ప్రవక్త ముహమ్మద్ ద్వారా అహ్ల్ అల్-బైత్‌పై ఉల్లేఖించిన ఖురాన్ వచనాలు, హదీసులను పఠిస్తూ,నిశ్శబ్దంగా సంతాపం వ్యక్తపరిచి కన్నీటి నివాళులు అర్పిస్తారు.ఈ ప్రక్రియలో శరీరదండన లేదా స్వీయవేదన (ధ్వజమెత్తడం) జరగదు. ఇది ఇమామ్ హుస్సేన్ మరణించిన దినమైన ఆశురా నాడు జరిగే ప్రధాన కార్యచరణల్లో ఒకటిగా పరిగణించబడుతుంది. మొహారం 11 రోజుల కార్యక్రమంలో,సున్నీ (ఇమామ్ హుస్సేన్ అనుచరులు) ఆయన చేసిన బలిదానాన్ని స్మరించుకుంటూ సంతాపాన్ని వ్యక్తం చేస్తారు.గత కొన్ని దశాబ్దాలుగా,తెలంగాణ ప్రాంతాల్లో "పీర్ల పండుగ" అనే సాంప్రదాయ సంతాప పర్వదినాన్ని ముస్లింలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంలో,సున్నీ ముస్లింలు ఇమామ్ హుస్సేన్ జ్ఞాపకార్థంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించగా,ముస్లింలు మొహర్రం నెల మొత్తంలో,కొన్ని ప్రాంతాలలో,ముఖ్యంగా "గున్నం" అనే అగ్నిగుండం గ్రామంలోని కేంద్ర భాగంలో శాశ్వతంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో తవ్వబడుతుంది.ఈ సందర్భంగా,గ్రామ పరిసరాల్లోని పాత చెట్లను దేవునికి బలిగా అర్పిస్తూ,పెద్ద మంటలు రేపుతారు.సుమారు వారం రోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో,గ్రామమంతటా,అనంతరం అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించబడతాయి. ప్రజలు తమ కోరికలు నెరవేర్చుకోవాలన్న మొక్కుబాటుగా,మండుతున్న నిప్పులపై నడిచే సంప్రదాయాన్ని పాటిస్తారు.అనేక హిందూ మెజారిటీ గ్రామాలలో,పీర్ల పండుగను మత సామరస్యాన్ని ప్రతిబింబించే పండుగగా భావించి,దాని మౌలిక ఆధ్యాత్మిక నేపథ్యాన్ని పక్కన పెట్టి ఉత్సాహంగా జరుపుకుంటారు.ఈ పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ప్రసిద్ధి గల కేంద్రమవుతాయి. ముస్లిం క్యాలెండర్ ప్రకారం మొహరం నెల నుండి సంవత్సరం ఆరంభం అవుతుంది.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో పీర్ల పండుగను ప్రతి ఏడాది పీర్ల చావిడి వద్ద ఘనంగా జరుపుకుంటారు.ఈ పీర్ల పండుగను ముజావర్(మూతావల్లి) షేక్ సైదా, వంశపారంపర్యంగా సాంప్రదాయాన్ని పాటిస్తూ తరతరాలుగా కొనసాగిస్తుండగా గత 40 ఏళ్ల నుండి షేక్ సైదా మొహరం పీర్ల పండగ ను ఎలాంటి ఆదాయం లేకపో యినా తన సొంత ఖర్చులతో ఘనంగా జరుపుతున్నారు. 3,5,షరగత్లో పట్టణంలో పిర్ల ఊరేగింపు ,7,10 షరగత్లో పీర్లకొట్టం ముందర అగ్ని గుండంలో పీర్లు నడిచే కార్యక్రమం భక్తులు ప్రజలు "అసైదుల్లా" అంటూ భక్తితో అగ్ని గుండంలో నడిచి కోరికలు, మొక్కులు కోరుకునే కార్యక్రమం హసేన్ హుసేన్, మౌలాలి,రడ హుస్సేన్, గౌడ్ సంఘం చందమామ పీర్ల ను హుజూర్ నగర్ పుర వీధులలో ఊరేగిస్తుండగా, ప్రజలు,నీళ్ళు ఆరబోస్తూ పీర్ల కు బెల్లం, కొబ్బరి కుడకలు సమర్పిస్తూ పూజలు చేశారు. చివరి రోజు ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి మొహర్రం పీర్ల పండుగ ముగింపు కార్యక్రమాలు, అగ్నిగుండం పూడ్చటం, పీర్లు భక్తులతో హుజూర్ నగర్ పట్టణంలో ఊరేగింపుగా మేళతాళాలతో వెళ్ళి బావి దగ్గరకు వెళ్ళటంతో ముగుస్తాయి.ఈ సందర్భంగా ముజావర్ షేక్ సైదా మాట్లాడుతూ హిందూ ముస్లింలు మతసామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగను జరుపుకుంటారని వందలాది మంది భక్తులు పాల్గొని వాళ్ళ మొక్కలు తీర్చుకోవడం జరిగిందన్నారు.పీర్ల పండుగ ముగింపు కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు పీర్ల ముజావర్ లు షేక్ సైదా, మొయిన్,నాగుల్ మీరాలు ఆమె కు ఘన స్వాగతం పలికారు.పీర్లకు ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండం చుట్టూ ప్రదర్శనలు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ హుజూర్ నగర్ పీర్ల చావిడికి అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నామన్నారు.






# శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దర్శనం - తొలి ఏకాదశి వేడుకలు




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

స్థలం: శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, తొండమాన్‌పురం, శ్రీకాళహస్తి మండలం. సందర్భం: తొలి ఏకాదశి ముఖ్య అతిథులు: శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుప్రత్యేక పూజలు amp; సత్కారాలు:మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ చైర్మన్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఇతర ప్రముఖులు:ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు: పగడాల రాజు శివ యాదవ్ పఠాన్ ఫరీద్ (నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు) సాధనమున్న రాయల్ (దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు) బుల్లెట్ జయశ్యామ్ ఆవుల శ్రీనివాసులు ఉత్తరాది శరవణ కుమార్ (మాజీ కౌన్సిలర్) కంట ఉదయ్ కుమార్ రామచంద్ర రెడ్డి కొల్లూరు హరినాథ్ నాయుడు పెరుమాళ్ చౌదరి వేలూరు రమేష్ షేక్ అస్లాం ఫజల్ బాబు జయ కృష్ణ సూరి రవి సుధీర్ ఈశ్వర్ సాయి మరికొందరుభక్తుల రద్దీ:ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు కుటుంబ సమేతంగా బారులు తీరి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

# షేక్ సిరాజ్ భాష, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నిక




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తేదీ: 2025-07-06 స్థలం: తిరుపతివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన షేక్ సిరాజ్ భాష, మాజీ మంత్రి మరియు పుంగనూరు శాసనసభ్యులు డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్ భాష తన నూతన పదవిని పెద్దిరెడ్డి గారికి తెలియజేశారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి అభినందనలు: సిరాజ్ భాషను హృదయపూర్వకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిరాజ్ భాష హామీ: పార్టీకి తన సేవలను అందిస్తానని, పార్టీ విజయానికి కృషి చేస్తానని పెద్దిరెడ్డి గారికి హామీ ఇచ్చారు. ఉపస్థితులు: కామి వెంకటేశ్వర్లు, ఇలియాస్, బషీర్, ఇస్మాయిల్, మహమ్మద్ వంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిరాజ్ భాషను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో చర్చించిన అంశాలు: ప్రస్తుత రాజకీయ పరిస్థితులు రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి చేపట్టవలసిన కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయడం.

# జగ్గురాజుపల్లి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం




స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ముఖ్య అతిథి: శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డిజగ్గురాజుపల్లి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారికి స్థానిక మహిళలు హారతులతో, పూలమాలలతో స్వాగతం పలికారు. కళాకారుల డప్పు వాయిద్యాలు, కోలాట ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

శ్రీ సుధీర్ రెడ్డి గారి కార్యక్రమ విశేషాలు: గ్రామస్తులతో మమేకం: గ్రామస్తుల క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలపై అవగాహన: ఆసరా పింఛన్లు, రైతు భరోసా, అమ్మ ఒడి వంటి పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల సంఖ్య, అనుభవాలను తెలుసుకున్నారు. అర్హులైన వారికి సహాయం అందేలా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను స్వీకరణ: ప్రభుత్వ పాలనపై సూచనలు, సలహాలు స్వీకరించారు. గడపగడపకు మమేకం: గ్రామంలోని సమస్యలను స్వయంగా గుర్తించేందుకు గడపగడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి చర్యలు: తాగునీటి సమస్య, రోడ్ల మరమ్మత్తులు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు వంటి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు సూచించారు. కొన్ని సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించి, మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఫలితం: ఈ కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత చేరువయ్యారని, ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరిందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# మిరియాల బాబా గౌసియా ఆశ్రమం లో అశ్రు నయనాలతో పీర్ల పండగ

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 06





రేణిగుంట మిరియాల బాబా గౌసియా ఆశ్రమం నందు షహాదత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొహర్రం మాస 10వ రోజున పురస్కరించుకొని పవిత్ర షహాదాత్ కార్యక్రమంలోని పీర్ల నీటి ప్రస్థాన కార్యక్రమాన్ని గౌసియా ఆశ్రమ పీఠాధిపతి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మషాయక్ అసోసియేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఖ్వాజా జూబేర్ హయాత్ ఖాదరీ ఆశ్రమ శిష్య బృందంతో కలిసి భక్తి శ్రద్ధలతో అశ్రు నయనాలతో నిర్వహించారు. పీఠాధిపతి జూబేర్ హయాత్ ఖాదరీ మాట్లాడుతూ ప్రపంచ మానవ జాతి ధర్మ సంస్థాపన కోసం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మనువడు హజరత్ హుస్సేన్ షహీదీ తన కుటుంబీకులతో కలిసి ప్రాణాలను త్యజించిన మహోన్నతమైన రోజు అని తెలియచేసారు. ఇటువంటి మహోన్నతమైన రోజుకు సంబంధించి కార్బలా యుద్ధంలో అమరులైన అమరవీరుల జ్ఞాపకార్థం పీర్లను ప్రతిష్టించి 10వ రోజు షహదత్ న పీర్ల ను నీటి ప్రస్థానాన్ని ఆశ్రమ ఆనవాయితీ గా కొనసాగిస్తూ ప్రజలకు సన్మార్గ ధర్మ బద్ధమైన జీవనాన్ని కొనసాగించుటకు దిక్సూచి గా నిలుస్తుంది అని తెలిపారు. కర్బలా అమరవీరుల కు ఆ సర్వేశ్వరుడైన అల్లాహ్ రాబ్బుల్ ఇజ్జత్ కి కర్బలా అమరవీరుల పేరిట ఫాతెహా నిర్వహించి పానకము, 100మంది కి అన్న ప్రసాదాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో సద్గురు మిరియాల బాబా ఆధ్యాత్మిక శిష్య బృందం, గురువులు జుబేర్ హయాత్ ఖాదరీ ఆధ్యాత్మిక శిష్య బృందం, తిరుపతి జాఫర్, బాలాజీ, నందా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాక స్వామివారి దర్శించుకున్న ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషన్ కార్యదర్శి వెంకట సాయి ప్రసాద్



కాణిపాకం జులై 6 స్వర్ణ సాగరం

కాణిపాకం స్వామివారి దర్శించుకున్న ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషన్ కార్యదర్శి వెంకట సాయి ప్రసాద్. ,ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ కార్యదర్శి (ఫక్) జి వెంకటసాయిప్రసాద్ ఆదివారం స్వయంబు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని కుటుంబసమేతం గా దర్శించుకోవడమైనది. వారికి జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ , కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి స్వాగతం పలికి ఏర్పాటుచేసి, వేదంపండితుల ఆశీర్వాదం చేయించి పని వారి తీర్థప్రసాదాలు అందిచడమైనది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఢిల్లీ బాబు పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి పూతలపట్టు శాసనసభ్యులు

## పందిగుట్టూరు గ్రామ మహిళలతో ముచ్చటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే



ఐరాల, జులై 6 : స్వర్ణ సాగరం

ఐరాల మండలం, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఐరాల మండలంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పందికొట్టూరు గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మురళీమోహన్ గారు గ్రామ మహిళలతో సరదాగా ముచ్చటించారు. మహిళల సమస్యలు స్వయంగా విన్న ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న6 సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించారు. మహిళ లందరూ వాటి గురించి తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలి, అని సూచించారు. పథకాలు నిజంగా లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని చెక్ చేస్తూ మహిళల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ఆయన స్పష్టత ఇచ్చారు. వారి సందేహాలను తొలగిస్తూ, మరింత సమాచారం కోసం సంబంధిత అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు బొమ్మన శ్రీధర్, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరి బాబు నాయుడు, ఐరాల జడ్పిటిసి వి సుచిత్ర కన్నయ్య నాయుడు, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ అధ్యక్షులు గిరిధర్ బాబు, కాణిపాకం మాజీ ఛైర్మన్ మణినాయుడు, మాజీ జెడ్పీటీసీ లతా బాబునాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధు సూదన్ రావు, నాయకులు మేదర్లమిట్ట మోహన్ నాయుడు, హేమాద్రి నాయుడు, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాణిపాక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం

## కార్యక్రమంలో 14 గ్రామాలు ఉభయ దారులు ఆలయ అధికారులు

కాణిపాకం , జులై 6 స్వర్ణ సాగరం



కాణిపాకం స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై 14 గ్రామాల ఉభయ దారులు ఆలయ అధికారులు సమీక్షా సమావేశం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం 2025 వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు 14 గ్రామస్తుల ఉభయదారులతో బ్రహ్మోత్సవాలపై సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ మాట్లాడుతూ ఉభయదారు సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించుకుందాం ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉబయదారులందరూ సహకరించాలని ఈ.వో కోరారు, ఈ కార్యక్రమంలో ఉబయదారుల సంఘం అధ్యక్షుడు ఈశ్వర్ బాబు, దేవస్థానం మాజీ చైర్మన్లు మోహన్ నాయుడు, జగన్నాథ రెడ్డి, మణి నాయుడు, మోహన్ రెడ్డి, ఈ.ఈ వెంకట నారాయణ, ఏఈవోలు ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ప్రసాద్, ధనంజయ, ధనపాల్, సూపర్డెంట్లు, అర్చకులు, వేద పండితులు, 14 గ్రామస్తులు ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

సంఘాలు: ఏఐటియుసి, సి ఐ టి యు ప్రదేశం: శ్రీకాళహస్తి నియోజకవర్గం

కార్యక్రమం: బైక్ ర్యాలీసమ్మెకు పిలుపునిచ్చిన కారణాలు: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు కార్మికుల హక్కుల పరిరక్షణర్యాలీ వివరాలు: శ్రీకాళహస్తి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రారంభం ప్రధాన వీధుల గుండా ర్యాలీ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు సమ్మెకు మద్దతు కోసం ప్రజలకు విజ్ఞప్తిప్రధాన డిమాండ్లు: కార్మిక చట్టాల సవరణ కనీస వేతనం అమలు ధరల పెరుగుదల నియంత్రణ నిరుద్యోగ సమస్య పరిష్కారంప్రముఖుల ప్రసంగాలు: సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య: కార్మికుల ఐక్యత, సమ్మె విజయం ద్వారా ప్రభుత్వానికి గుణపాఠం. ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కత్తి రవి: నిర్మాణ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం, సంక్షేమ చర్యల అవసరం.పాల్గొన్న నాయకులు: ఏఐటియుసి: కార్తీక్, మల్లికార్జున్, సాయి మురళి, జనార్ధన్, సురేష్ పాండు, సెల్వ రమణ, అమలు మురళి

సిఐటియు: గురవయ్య, గంధం మణి, సంక్రాంతి, వెంకటయ్య, వేణుభవిష్యత్ కార్యాచరణ:సమస్యల పరిష్కారం కోసం తీవ్ర ఆందోళన కార్యక్రమాల హెచ్చరిక.

# శ్రీకాళహస్తి వాయులింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు - అగ్నిగుండ మహోత్సవం







(జూలై 06, 2025)స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

స్థలం: శ్రీకాళహస్తి, ఆంధ్రప్రదేశ్ (ప్రసిద్ధ శైవ క్షేత్రం)దేవాలయం: శ్రీ వాయులింగేశ్వర స్వామి (ధర్మరాజ స్వామి)సందర్భం: వార్షిక బ్రహ్మోత్సవాలు, జూలై 06, 2025ముఖ్యాంశాలు: అగ్నిగుండ మహోత్సవం: అత్యంత వైభవంగా నిర్వహించబడిన అగ్నిగుండ మహోత్సవం శ్రీకాళహస్తిలో జరిగింది. భక్తుల తాకిడి: దేశ నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. మొక్కులు: వేలాది మంది భక్తులు ధర్మరాజ స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అగ్నిగుండ ప్రవేశం: వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నాదాల మధ్య భక్తిశ్రద్ధలతో అగ్నిగుండ ప్రవేశం నిర్వహించబడింది. భక్తుల విశ్వాసం: అగ్నిగుండ ప్రవేశం ద్వారా సకల పాపాలు తొలగిపోతాయని, ఇష్టకామ్యార్థ సిద్ధి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. క్షేత్ర పురాణం కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తుంది.ఆలయ అధికారుల ఏర్పాట్లు: భక్తుల సౌకర్యార్థం అన్నదానం, వసతి, త్రాగునీరు వంటి ఏర్పాట్లను చక్కగా నిర్వహించారు. దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ద్వారా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా దర్శనం చేసుకునేలా చర్యలు తీసుకున్నారు.భక్తుల అనుభూతి: అగ్నిగుండ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు పునీతులైన భావనతో ధర్మరాజ స్వామి అనుగ్రహం తమపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించుకున్నారు

# కాణిపాక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 2025 వివరాలు



కాణిపాకం , జులై 6 : స్వర్ణ సాగరం

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల వివరాలు.తేదీ 27.08.2025 నుండి 16.09.2025 వరకు.1,వినాయక చవితి 27.08.2005 బుధవారం.

2, ధ్వజారోహణం, హంస వాహనం 28.08.2025 గురువారం.

3, బంగారు నెమలి వాహనం 29.08.2025 శుక్రవారం.

4, మూషిక వాహనం 30.08.2025 శనివారం.

5, బంగారు చిన్న, పెద్ద శేష వాహనములు 31.08.2025 ఆదివారం.

6, చిలుక వాహనము, వృషభ వాహనము 01.09.2025 సోమవారం.

7, గజవాహనము 02.09.2025 మంగళవారం.

8, రథోత్సవం 03.09.2025 బుధవారం.

9, తిరుకల్యాణం, అశ్వా వాహనం 04.09.2025 గురువారం.10, ధ్వజ వరోహణము, ఏకాంత సేవ 05.09.2025 శుక్రవారం.

ప్రత్యేక ఉత్సవాలు,11, అధికారనంది వాహనం 06.09.2025 శనివారం.

12, రావణబ్రహ్మ వాహనము, 07.09.2025 ఆదివారం.

13, యాళి వాహనం 08.09.2025 సోమవారం.

14, సూర్యప్రభ వాహనము 09.09.2025 మంగళవారం.

15, చంద్రప్రభ వాహనము 10.09.2025 బుధవారం.

16, కల్పవృక్ష వాహనం 11,09.2025 గురువారం.17, విమానోత్సవం 12.09.2025 శుక్రవారం.

18, పుష్పపల్లకి 13.09.2025 శనివారం.

19, కామదేను వాహనం 14.09.2025 ఆదివారం.

20, పూలంగి సేవ 15.09.2025 సోమవారం.

21, తెప్పోత్సవం 16,09.2025 మంగళవారం.

21 రోజులపాటు శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా 14 గ్రామాల ఉదయదారులు ఆలయ పరిసర ప్రాంత భక్తులు సంబంధిత అధికారులు అందరూ కలిసి నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# తిరుపతి జిల్లా ధర్మరాజుల స్వామివారి బ్రహ్మోత్సవాలు - జనసేన పార్టీ అన్నదాన కార్యక్రమం






స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

స్థలం: తిరుపతి జిల్లా, ధర్మరాజుల స్వామివారి దేవాలయం సందర్భం: ధర్మరాజుల స్వామివారి బ్రహ్మోత్సవాలు కార్యక్రమం: జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంధర్మరాజుల స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా జనసేన పార్టీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించింది. వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించేందుకు చల్లని మజ్జిగ, రుచికరమైన పులిహోర వంటివి భక్తులకు అందించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు: జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి కుమార్

కాపునాడు టౌన్ అధ్యక్షులు పగడాల ప్రతాప్ ఈర్ల చిరంజీవి తొట్టంబేడు మండలం నుండి పేట చంద్ర, సూరిబాబు, పర్వతాల హరికృష్ణ, మహేష్, గంధం, శ్రీను, లక్ష్మణ్, మణి, పసల సురేష్, చందు, రాజా, నవీన్ చంద్ర శేఖర్ వీర మహిళ కవిత స్వచ్ఛంద సేవకులుకార్యక్రమం చాలా వ్యవస్థీకృతంగా నిర్వహించబడ ంది. భక్తులందరూ క్యూలైన్లలో నిల్చొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ తన సామాజిక సేవా దృక్పథాన్ని చాటుకుంది. ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ కావాలనే పార్టీ ఆకాంక్షను ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. బ్రహ్మోత్సవాల సందడి నడుమ జరిగిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది.

# కనిగిరి ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలు పరిశీలిస్తున్న ప్రత్యేక బృందం




కనిగిరి స్వర్ణ సాగరం జులై 06

కనిగిరి ప్రాంత ఫ్లోరైడ్,డయాసిస్ సెంటర్, నీటి సమస్యలపై మార్కాపురం పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు కనిగిరి మండలం కమ్మవారిపల్లి, పునుగోడు వాటర్ స్కీం ను స్టేట్, జిల్లా అధికారులు పరిశీలించడం జరిగింది.

# బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ నియోజకవర్గం విశృత స్థాయి సమావేశం

## ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి స్వర్ణ సాగరం జులై 06



మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,జిల్లా పార్టీ నాయకులు అధ్యక్షతన,"బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ" కార్యక్రమ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయాలని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హెూల్ నందు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిల్లా రీజినల్ కో–ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరావు వైయస్ఆర్‌సీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ,ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు.కావున ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,కో–ఆప్షన్ సభ్యులు, కౌన్సిల్లర్లు, సర్పంచులు మరియు రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గం,మండలం గ్రామ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,సోషల్ మీడియా సభ్యులు అభిమానులు తప్పకుండా హాజరు కావలసినదిగా ఆయన కోరడమైనది.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

తేదీ దేశం: శ్రీకాళహస్తి, శ్రీరామ్ నగర్ కాలనీ, 109వ పోలింగ్ బూత్ ముఖ్య అతిథి: డాక్టర్ చంద్రప్ప (తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు) ఇతర ప్రముఖులు: ఉమా (బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు), పరంజ్యోతి, కళ్యాణమ్మ, చంద్రశేఖర్ (బిజెపి కార్యకర్తలు), అరుణ, ప్రియాంక, లత (పోలింగ్ బూత్ అధ్యక్షులు) కార్యక్రమ విశేషాలు: డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు. డాక్టర్ చంద్రప్ప గారి ప్రసంగం: డాక్టర్ ముఖర్జీ జీవితం, త్యాగాలు, దేశభక్తి, "ఒక దేశం, ఒక విధానం, ఒక జెండా" నినాదం గురించి వివరణ. దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. బిజెపి కార్యకర్తలకు రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి సహాయం చేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అన్నదాన కార్యక్రమం. ప్రజల భాగస్వామ్యం: స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారికి నివాళులర్పించారు. పురుషులు, మహిళలు, పిల్లలు అందరూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కృతజ్ఞతలు: కార్యక్రమ నిర్వాహకులు ముఖ్య అతిథి డాక్టర్ చంద్రప్ప, పాల్గొన్న ప్రజలు, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ లక్ష్యం: డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితం మరియు ఆశయాలను ప్రజలకు అవగాహన కల్పించడం.

స్వర్ణసాగరం



# పాలేరు గ్రామంలో మండల వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 6

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని పాలేరు గ్రామంలో మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, మండల వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, ఈనెల 9వ తేదీన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బంగారుపాళ్యం మండల మామిడి మార్కెట్ యార్డ్ నందు రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో, కూటమి ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం పట్టించుకోకపోవడంతో కిలో ధర రెండున్నర రూపాయలు పలకడంతో, రైతులు విలవిలాడుతున్నారు. రాష్ట్రానికి రైతు వెన్నెముక అని చెప్పి ఈరోజు రైతుల పాలిట శాపంగా మారిన కూటమి ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలకు దారితీస్తుందని తెలిపారు. ఈ విషయంపై పోరాటానికై వస్తున్న జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని మండల కార్యకర్తల సమావేశంలో డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే లలిత థామస్ మాట్లాడుతూ, రైతుకు అండగా నేనున్నానని భరోసా కల్పిస్తూ, నేను ఒక రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినని రైతుల బాధలు చూడలేక చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు, గత నెల క్రితం రైతుల పట్ల పోరాటం చేయగా, రైతులకు మేలు జరిగిందని లలిత థామస్ తెలిపారు. మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో ఉన్నటువంటి రైతులు మామిడి పంటలపై ఆధారపడుతున్నారని, మన ప్రాంతానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రావడం ఎంతో శుభప్రదంగా భావిస్తున్నామని, సౌత్ ఇండియాలోనే బంగారు పాల్యం మార్కెట్ మూడవ స్థానంలో నిలబడి ఉందని, ఇటువంటి చోట కూటమి ప్రభుత్వం రైతులను మోసగించడం, మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని కుమార్ రాజా తెలిపారు. ఇప్పటికీ దాదాపు మామిడి పంట 50% అలాగే ఉందని, దీనిపై ప్రభుత్వం ఇప్పటికి చొరవ చూపకపోవడంతో జగన్మోహన్ రెడ్డి బంగారుపాలెం కు వచ్చి రైతుల పట్ల ఏమి మాట్లాడుతారో అని రైతులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారని కుమార్ రాజా చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా కార్యకర్తలు బంగారుపాలెం లో సమావేశానికి రావడానికి తమ గ్రామాలలో తెలియపరచి సభను విజయవంతం చేయాలని కోరారు. బంగారుపాళ్యంలో ఎలిఫైడ్ దిగడానికి దాదాపు ఎస్పీ నుండి ఉత్తర్వులు అందాయని, బైపాస్ నందు చరణ్ డాబా పక్కగా ఎలిఫైడ్ దిగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, థామస్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, అరుణామలై రెడ్డి, ప్రభు నాయుడు, గోవిందస్వామి, పాలాక్షి రెడ్డి, బంగారుపాళ్యం వైస్ సర్పంచ్ కామరాజు, బీసీ సెల్ నాయకులు ఎల్లప్ప, మొగిలీశ్వర్, కరుణాకర్, సర్పంచుల సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మైనారిటీ సెల్ జాకీర్,సర్దార్, మండల యువత అధ్యక్షులు గజేంద్ర, నాయకులు అశోక్ రెడ్డి, కమలాపతి రెడ్డి, రఘుపతి రాజు, సాంబయ్య, కుమారస్వామి, మునీంద్ర, తదితర మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి పర్యటన: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య మంత్రి శ్రీ విడదల రజిని సత్య కుమార్ యాదవ్ కు ఘన స్వాగతం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

స్థలం: తిరుపతి రైల్వే స్టేషన్ సందర్భం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి శ్రీ విడదల రజిని సత్య కుమార్ యాదవ్ గారి తిరుపతి పర్యటన. ముఖ్య అతిథి: మంత్రి శ్రీ విడదల రజిని సత్య కుమార్ యాదవ్ స్వాగత కర్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలా ఆనంద్

హైలైట్స్: కోలా ఆనంద్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు. స్థానిక కళాకారులచే రూపొందించబడిన కలంకారీ శాలువాతో మంత్రిని సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. మంత్రి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన కీలక విషయాలను స్థానిక అధికారులతో చర్చించారు. తిరుపతి ప్రాంతంలో వైద్య సేవలను మరింత మెరుగుపరచడం గురించి ఆలోచించారు. కోలా ఆనంద్ ఆశాభావం: మంత్రి గారి పర్యటన తిరుపతి ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు కల్పించడంలో సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నారా లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటన





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ఎక్కడ: నెల్లూరు జిల్లా (తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రారంభం) ఎవరు: శ్రీ నారా లోకేష్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి)ముఖ్యాంశాలు: ఘన స్వాగతం: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రీ నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. కోలా ఆనంద్ శాలువా కప్పి సన్మానించారు. ఇతర స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. పసుపు జెండాలు, బ్యానర్లతో విమానాశ్రయం ప్రాంగణం కళకళలాడింది.

పర్యటన ఉద్దేశ్యం: నెల్లూరు జిల్లాలో పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఈ పర్యటన చేపట్టారు. ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారని స్థానిక నాయకులు తెలిపారు. ఉత్సాహ వాతావరణం: జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలు లోకేష్ రాకతో ఉత్సాహంగా నినాదాలు చేశారు. లోకేష్ రాకతో జిల్లాలో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్తేజం వెల్లివిరిసింది. ప్రయాణం: తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి నెల్లూరు జిల్లాకు ప్రయాణమయ్యారు.

# వివాహిత మృతి వెనక దాగివున్న కుట్ర కోణాలపై డీఎస్పీ విచారణ



పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 6.

మండల కేంద్రమైన పెళ్ళకూరులో ఆదివారం సాయంత్రం నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు మహిళ మృతి వెనుక దాగి ఉన్న కుట్ర కోణాలపై విచారణ చేపట్టారు. పునబాక తూర్పు కండ్రిక గిరిజన కాలనీకి చెందిన అమాస దుర్గ (27) మృతిపై నెలకొన్న అనుమానాలతో చోటు చేసుకున్న పరిణామాలపై ఆయన విచారణ చేపట్టారు. దుర్గ మానసిక వేదనకు, ఆమె ఆత్మహత్యకు దారి తీసిన సంఘటనలు ఏమిటని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వస్తే దళిత నాయకుడు యాగాన్ని బెన్నీ పై అదే గ్రామానికి చెందిన పలువురు దాడికి ఎందుకు పాల్పడ్డారు అని విచారించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ సాక్షిగా దళిత నేత బెన్నీపై దాడికి పాల్పడిన వారిని ఎందుకు వదిలేశారు అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చిన నిందితులను వదిలేయడం వెనుక దాగి ఉన్న కుట్ర కోణాలు ఏమిటని స్థానికులు అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నారు. ఈ కేసు విషయంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి, డిజిపికి, మానవ హక్కుల కమిషన్ కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.

# బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ఉత్సవాలు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమ విశేషాలు: నివాళులు: బాబు జగ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను, ఆదర్శాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. అన్నదానం: అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదలకు, అనాథలకు భోజనం పెట్టారు. దానధర్మాలు: పేదలకు చలికాలం సందర్భంగా వేడి దుప్పట్లు, బట్టలు పంచిపెట్టారు.

దామోదరం రెడ్డి ప్రసంగం:దామోదరం రెడ్డి తన ప్రసంగంలో బాబు జగ్జీవన్ రామ్ గారు దేశం కోసం, ముఖ్యంగా దళితులు, పేదల కోసం చేసిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సమాజంలో అణగారిన వ్యవస్థ బలోపేతం కోసం ఆయన చేసిన అలుపెరగని పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. జగ్జీవన్ రామ్ గారిని దార్శనికుడు, సామాజిక సంస్కర్త, ప్రజా నాయకుడిగా అభివర్ణించారు. ఆయన ఆదర్శాలను ఆచరించాలని, ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని పిలుపు నిచ్చారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి సమాజ సేవ చేయాలని, పేదల బాగుకోసం కృషి చేయాలని కోరారు. జగ్జీవన్ రామ్ గారి జయంతిని సామాజిక సేవా దినోత్సవంగా భావించి అందరూ కలిసి పనిచేద్దామని ప్రతిజ్ఞ చేశారు. నేటి భవిష్యత్ తరాల వారికి ఆయన మార్గదర్శి అని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు: అధ్యక్షులు సురేంద్ర రెడ్డి ఆంటోనీ చందు పురుషోత్తం సారధి చరణ్ స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పరిశ్రమ వాహనాలతో పొంచి ఉన్న ప్రమాదం

పెళ్లకూరు స్వర్ణసాగరం జూలై 6.



మండలంలోని శిరసనంబేడు గ్రామంలో ఉన్న ఓ స్టీల్ పరిశ్రమ వాహనాల రాకపోకల వల్ల ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న స్టీల్ పరిశ్రమ వాహనాలు రాకపోకలతో గతంలో ఓచిన్నారి ప్రాణం లారీ టైర్ల కింద నలిగిపోయిందని, భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉన్నాయని స్థానికులు అంటున్నారు. పరిశ్రమ వాహనాల కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న రహదారి మార్గాన్ని సంబంధిత యజమానులు స్వాధీనం చేసుకోవడంతో గ్రామంలో ఉన్న ప్రధాన వీధి గుండా పరిశ్రమ లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే అదే మార్గంలో పాఠశాలకు వెళ్లి వచ్చే విద్యార్థులు, స్థానికులకు పెను ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా పరిశ్రమకు సరఫరా చేసే ముడి ఇనుము, వేస్ట్ మెటీరియల్ రోడ్డు మీద పడడం వల్ల ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురవుతున్నట్లు స్థానికులు అంటున్నారు. పరిశ్రమ వాహనాలను గ్రామం మీదుగా కాకుండా స్థానికులకు ఇబ్బంది లేనటువంటి మరో మార్గం ద్వారా రవాణా కొనసాగించేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని స్థానికులు అంటున్నారు. గ్రామంలోని చిన్నారులకు, వృద్ధులకు పరిశ్రమ వాహనాల వల్ల ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ కంపెనీ యాజమాన్యం పట్టించుకోకుండా వ్యవహరించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ యాజమాన్యం తీరుపై రాష్ట్ర పరిశ్రమల శాఖ పూర్తిస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మామిడి.. ఇలా నిల్వ చేశారంటే..



కొన్నిసార్లు మార్కెట్ నుంచి చెట్టు నుంచి ఒకేసారి ఎక్కువ మామిడి పండ్లు తెచ్చుకుంటూ ఉంటాం. అటువంటి పరిస్థితిలో వాటిని సరిగ్గా నిల్వ చేయకపోతే కొన్ని రోజుల్లోనే అవి కుళ్ళిపోవడం ప్రారంభిస్తాయి. సరిగ్గా నిల్వ చేయకుంటే త్వరగా పాడైపోతాయి. దీంతో డబ్బును వృధా చేయడమే కాకుండా రుచి కూడా కోల్పోతాయి. వేసవి వచ్చిందంటే అందరి నోట ఒకే పేరు వినిపిస్తుంది.. అదే మామిడి పండ్లు. కానీ ఇవి ఏడాదంతా దొరకవు. ఒక్క వేసవి సీజన్‌లోనే మామిడి పండ్లు దొరుకుతాయి. మరో సమస్య ఏంటంటే.. వీటిని కొన్న తర్వాత పట్టుమని వారం రోజులు కూడా నిల్వ చేయలేం.. వెంటనే పాడైపోతాయి. కొన్నిసార్లు మార్కెట్ నుంచి చెట్టు నుంచి ఒకేసారి ఎక్కువ మామిడి పండ్లు తెచ్చుకుంటూ ఉంటాం. అటువంటి పరిస్థితిలో వాటిని సరిగ్గా నిల్వ చేయకపోతే కొన్ని రోజుల్లోనే అవి కుళ్ళిపోవడం ప్రారంభిస్తాయి. సరిగ్గా నిల్వ చేయకుంటే త్వరగా పాడైపోతాయి. దీంతో డబ్బును వృధా చేయడమే కాకుండా రుచి కూడా కోల్పోతాయి. అయితే మామిది కొనుగోలు చేసిన తర్వాత ఇంటికి తీసుకువచ్చాక ఎక్కువ కాలం తాజాగా ఉంచడానికి, వాటిని సరిగ్గా నిల్వ చేయడం చాలా ముఖ్యం. రుచి కోల్పోకుండా ఎక్కువ కాలం మామిడి పండ్లు నిల్వ ఉంచడానికి ఈ కింది చిట్కాలు పాటించండి.. పచ్చి, పండిన మామిడి పండ్లను ఎప్పుడూ కలిపి నిల్వ చేయకూడదు. పండిన మామిడికాయలు విడుదల చేసే వాయువు వల్ల పచ్చి మామిడికాయలు కూడా త్వరగా పక్వానికి వస్తాయి. దీనివల్ల అవి త్వరగా చెడిపోతాయి. పచ్చి మామిడికాయలను విడివిడిగా, కాగితం లేదా వార్తాపత్రికలో చుట్టి నిల్వ చేయాలి. మామిడి పండ్లను నేరుగా ప్లాస్టిక్ సంచిలో నిల్వ చేయడం వల్ల అవి తేమగా మారుతాయి. దీంతో అవి త్వరగా కుళ్ళిపోతాయి. బదులుగా వాటిని వార్తాపత్రిక లేదా కాటన్ వస్త్రంలో చుట్టి పెట్టాలి. ఈ పద్ధతి మామిడి పండ్లను పొడిగా, తాజాగా ఉంచడానికి సహాయపడుతుంది. ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి కూడా. మామిడి పండ్లు పూర్తిగా పండిన తర్వాత, పాడైపోకుండా ఉండటానికి వాటిని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయాలి. వాటిని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం వల్ల వాటి షెల్ఫ్ లైఫ్ 45 రోజుల వరకు పెరుగుతుంది. మామిడి పండ్లు ఎండిపోకుండా గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయాలి.మీ దగ్గర చాలా పండిన మామిడి పండ్లు ఉంటే, వాటిని తర్వాత ఉపయోగించాలని అనుకుంటే, వాటి గుజ్జును తీసి ఫ్రీజర్‌లో నిల్వ చేయవచ్చు. లేదంటే మామిడి పండ్లను కోసి ముక్కలను డీప్ ఫ్రీజ్ చేయవచ్చు. ఇలా చేస్తే ఏడాది పొడవునా మామిడి రుచులు ఆస్వాధించవచ్చు. అయితే వీటిని గాలి చొరబడని కంటైనర్, జిప్ లాక్ బ్యాగ్ వంటి వాటిని ఉపయోగించాలి. మామిడి పండ్లను ఎక్కువ తేమ, వేడి ఉన్న ప్రదేశంలో ఉంచడం వల్ల అవి త్వరగా కుళ్ళిపోతాయి. ఎల్లప్పుడూ సరైన వెంటిలేషన్ ఉన్న, ఉష్ణోగ్రత సాధారణంగా లేదా కొద్దిగా చల్లగా ఉండే ప్రదేశంలో మామిడి పండ్లను నిల్వ చేయడానికి ప్రయత్నించాలి.

# ఇలా చేసి చూడండి.. చిటికెలో నిద్రముంచుకొస్తుంది



కొంతమంది పగటిపూట స్నానం చేసినప్పటికీ రాత్రి పూట కూడా స్నానం చేయడానికి కూడా ఇష్టపడతారు. శీతాకాలంలో ఇలా చేయకపోవచ్చు కానీ వేసవిలో మాత్రం తప్పనిసరిగా వేడి నుంచి ఉపశమనం పొందడానికి ఖచ్చితంగా ఇలా చేస్తారు. నిజానికి రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు నిపుణులు. చాలా మంది రాత్రి పడుకునే ముందు స్నానం చేయడానికి ఇష్టపడతారు. కొంతమంది పగటిపూట స్నానం చేసినప్పటికీ రాత్రి పూట కూడా స్నానం చేయడానికి కూడా ఇష్టపడతారు. శీతాకాలంలో ఇలా చేయకపోవచ్చు కానీ వేసవిలో మాత్రం తప్పనిసరిగా వేడి నుంచి ఉపశమనం పొందడానికి ఖచ్చితంగా ఇలా చేస్తారు. దీని గురించి కాన్పూర్‌లోని లోహియా ఆరోగ్య ఆసుపత్రికి చెందిన డాక్టర్ శైలేంద్ర మిశ్రా మాట్లాడుతూ.. రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. మొత్తం రోజంతా అలసటను కూడా చిటికెలో తొలగిస్తుంది. వేసవి కాలంలో స్నానం చేసేటప్పుడు నీరు చాలా వేడిగా ఉండకూడదనే విషయం గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. దీనివల్ల మీకు మరింత వేడిగా అనిపించవచ్చు. కాబట్టి వేసవి కాలంలో చల్లని లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేయడానికి ప్రయత్నించాలి. రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం వల్ల రోజంతా ఉన్న అలసట తొలగిపోతుంది. శరీరం రిలాక్స్ స్థితిలోకి వెళుతుంది. రాత్రి స్నానం చేయడం వల్ల రోజంతా శరీరంపై ఉన్న క్రిములు, ఇన్ఫెక్షన్లు తొలగిపోతాయి. దీనివల్ల వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. నేటి బిజీ జీవనశైలిలో చాలా మందికి తగినంత నిద్ర లేదు. రాత్రిపూట సరైన నిద్ర రాని వ్యక్తులు కొందరు ఉంటారు. ఇటువంటి పరిస్థితిలో అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కోవల్సి ఉంటుంది. హెల్త్‌లైన్ ప్రకారం రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం వల్ల బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు స్నానం చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. వాటిలో ఒకటి రాత్రి స్నానం చేయడం వల్ల మీ మానసిక స్థితి బాగుంటుంది. రోజు పని ఒత్తిడి తర్వాత, రాత్రి పడుకునే కొన్ని గంటల ముందు స్నానం చేస్తే, చిరాకు వంటి సమస్యలు తగ్గుతాయి. ముఖం మీద మొటిమలు రావడానికి కారణం రోజంతా చర్మంపై చెమట, ధూళి ఉండటం. అటువంటి పరిస్థితిలో రాత్రి స్నానం చేయడం వల్ల చర్మం శుభ్రపడుతుంది. ఇలా చేయడం ద్వారా చర్మ సమస్యల నుంచి బయటపడవచ్చు. చర్మం కూడా ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుతుంది.

# ఈ కుక్క పిల్లను పెంచుకుంటున్నారా..



బీగిల్ పప్పీని ఇంటికి తెచ్చుకునే ముందు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. ఇవి అద్భుతమైన పెంపుడు జంతువులు అయినప్పటికీ, వాటికి ప్రత్యేక అవసరాలు ఉంటాయి. వాటిని అర్థం చేసుకోవడం, తగిన సంరక్షణ అందించడం ముఖ్యం. ఈ పది విషయాలు బీగిల్ యజమానులకు ఉపయోగపడతాయి. ఈ విషయాలు తెలుసుకోకుండా ఈ పప్పీని ఇంటికి తెచ్చుకుంటే ఇబ్బంది పడాల్సి వస్తుంది. బీగిల్ పప్పీని ఇంటికి తెచ్చుకునే ముందు 10 ముఖ్య విషయాలు తెలుసుకోవాలి. బీగిల్స్ శునకాలు శక్తివంతంగా ఉంటాయి. అపార్ట్‌మెంట్లలో నివసించే వారు ఎక్కువగా వీటిని పెంచుకుంటారు. బీగిల్ పప్పీని ఇంటికి తీసుకురావడానికి ముందు వాటి ప్రవర్తన, అవసరాలకు సంబంధించి కొన్ని కీలక అంశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. బీగిల్స్ వాసన ఆధారంగా అన్వేషిస్తాయి. అవి వాసన పసిగడుతూ దూరం వెళ్ళిపోతాయి. కాబట్టి వాటిని తప్పనిసరిగా పట్టీ వేసి ఉంచాలి. లేకపోతే అవి సురక్షితమైన ప్రదేశాల్లో ఉంచాలి. అవి తప్పించుకు వెళ్ళకుండా ఇది అవసరం. బీగిల్స్ చాలా శబ్దాలు చేస్తాయి. మొరగడం, అరుస్తూ ఉంటాయి. అపార్ట్‌మెంట్లలో నివసించే వారు దీనిని పరిగణించాలి. అవి తమ అసౌకర్యాన్ని, ఉత్సాహాన్ని శబ్దాల ద్వారా తెలియజేస్తాయి. ఈ చురుకైన పప్పీలకు చాలా వ్యాయామం అవసరం. రోజూ నడవాలి. ఆట సమయం తప్పనిసరి. విసుగు చెందకుండా, విధ్వంసక ప్రవర్తన నివారించడానికి ఇది సహాయపడుతుంది. బీగిల్స్ "తప్పించుకునే కళాకారులు". అవి కంచె కింద తవ్వగలవు. చిన్న గ్యాప్‌ల ద్వారా దూరి తప్పించుకుంటాయి. కాబట్టి ఇళ్ళు, పెరటి ప్రాంతాలను పప్పీ-ప్రూఫ్ చేయాలి. బీగిల్స్ ఆహారం పట్ల అధిక ప్రేమని ప్రదర్శిస్తాయి. ఇది శిక్షణకు సులభం ఐనా, అధికంగా తినడం, ఊబకాయానికి దారితీస్తుంది. కాబట్టి నియంత్రిత ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం తప్పనిసరి. వాటి బొచ్చు చిన్నది ఐనా, అవి చాలా వెంట్రుకలు రాలుస్తాయి. కాబట్టి క్రమం తప్పకుండా బ్రష్ చేయడం అవసరం. ఇది ఇంట్లో వెంట్రుకలు వ్యాపించకుండా నియంత్రిస్తుంది.

బీగిల్స్‌కు శిక్షణ ఇవ్వడం ఓర్పు కావాల్సిందే. వాటి తెలివితేటలు, మొండితనం శిక్షణను సవాలుగా మారుస్తాయి. స్థిరమైన, సానుకూల శిక్షణ పద్ధతులు ఉత్తమం. ఇవి గుంపు జంతువులు. స్నేహాన్ని కోరుకుంటాయి. ఎక్కువసేపు ఒంటరిగా వదిలివేస్తే, అవి వేరుపడుతున్నట్లు ఆందోళన చెందుతాయి. వాటికి తోడు ముఖ్యం. బీగిల్స్‌కు చెవి ఇన్ఫెక్షన్లు, ఊబకాయం, కొన్ని జన్యుపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడం ముఖ్యం. ఇది వాటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బీగిల్ పప్పీని తెచ్చుకోవడం ఒక లాంగ్ టర్మ్ ప్రాజెక్ట్ లాంటిది. అవి 12-15 సంవత్సరాలు జీవించగలవు. స్థిరమైన ప్రేమ, సంరక్షణ కోరుతాయి. వాటి జీవితాంతం మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి.

# ఈ డ్రెస్సింగ్ టిప్స్ చాలు.. అబ్బాయిలు అందరిలోనూ హ్యాండ్‌సమ్‌గా..



నేటి కాలంలో డ్రెస్సింగ్ సెన్స్ చాలా ముఖ్యమైన అంశంగా మారింది. ప్రజలు మీ డ్రెస్సింగ్ స్టైల్‌ను బట్టి మీ వ్యక్తిత్వాన్ని అంచనా వేయడం ప్రారంభించారు. అమ్మాయిల కంటే అబ్బాయిలకే ఫ్యాషన్ పరిజ్ఞానం తక్కువగా ఉందని గమనించవచ్చు. ఇలాంటి సమయంలో, మీరు మీ డ్రెస్సింగ్ గురించి గందరగోళంగా ఉంటే, స్టైలిష్, కూల్ లుక్ పొందాలనుకుంటే.. మీ స్టైల్‌కు మరింత మెరుగులు దిద్దుకోండి. సరైన రంగు బట్టలు ఎంచుకోండి: స్టైలిష్ గా కనిపించాలంటే దుస్తుల రంగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. జీన్స్,షర్ట్ లేదా టీ-షర్టు రంగుతో సరిపోలండి లేదా కాంట్రాస్ట్ కలర్ ధరిస్తే ఆకర్షణీయంగా, స్టైలిష్‌గా కనిపిస్తారు. మీరు ఏ రంగు బట్టలు బాగా కనిపిస్తారో కూడా ఒకటికి.. పదిసార్లు చెక్ చూసుకోండి. సరైన సైజు దుస్తులను ఎంచుకోండి: సరైన సైజు బట్టలను ధరించడం చాలా ముఖ్యం. మీరు వదులుగా ఉన్న దుస్తులలో లావుగా కనిపిస్తారు. అందుకే మీకు సరిపడే దుస్తులను ధరిస్తే మరిత లుక్ పెరుగుతుంది. అసౌకర్యంగా ఉండే దుస్తువలను అస్సలు ఎంపిక చేసుకోవద్దు. బట్టలు ద్వారా బూట్లు జతను ఎంచుకోండి: మీ బూట్లు మీ దుస్తులకు సరిపోలాలి. ఉదాహరణకు, మీరు స్పోర్ట్స్ దుస్తులను ధరించినట్లయితే దానితో పాటు స్పోర్ట్స్ షూలను ధరించండి. మంచి బూట్లు మొత్తం రూపాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే మీ వ్యక్తిత్వాన్ని ఆకర్షణీయంగా మార్చుతాయి. కేశాలంకరణ, గడ్డం ఆకర్షణీయంగా ప్లాన్ చేయండి: ఎంత స్టైలిష్ దుస్తులు వేసుకున్న మీ కేశాలంకరణ సరిగ్గా లేకుంటే మొత్తం రూపాన్ని పాడు చేస్తుంది. స్టైలిష్‌గా కనిపించాలంటే, మీ హెయిర్‌స్టైల్, గడ్డాన్ని మెయింటెయిన్ చేయాలి. ఇది మిమ్మల్ని ఆకర్షణీయంగా, స్టైలిష్‌గా చేస్తుంది. మీ విశ్వాసాన్ని మరింత పెంచుతుంది.

# ఆషాడంలో గోరింటాకు స్పెషల్.. ఎందుకు పెట్టుకోవాలంటే..!

ఆషాడం అనగానే గోరింటాకు గుర్తుకొస్తుంది. ముఖ్యంగా మహిళలు.. ఈ సీజన్లో గోరింటాకు ఎక్కువగా వాడుతారు. అది కూడా సహజంగా లభించే.. గోరింటాకును మాత్రమే.. చేతికి, కాళ్లకు పెట్టుకుంటారు. ఇప్పుడు.. ఆషాడమాసంలో.. గోరింటాకు ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు మహిళలు..ఇప్పుడు.. ఏ వాడలో చూసిన ఈ వేడుకలు చేసుకుంటున్నారు. కొత్తగా పెళ్లైన వధువులు మాత్రం ఖచ్చితంగా ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. ఎప్పుడు ఎక్కడ చూసిన సందడి కనబడుతుంది.. ఆషాడం సందర్భంగా గోరింటాకు ఫెస్టివల్స్ నిర్వహిస్తున్నారు.. గోరింటాకును తీసుకొని కొంత మంది మహిళలు ఒక్క వద్ద చేరుకొని.. అక్కడ గోరింటాకు తయారు చేస్తున్నారు. అంతేకాకుండా.. చేతులు, కాళ్లకు ఈ గోరింటాతో ముస్తాబమవుతున్నారు. గోరింటాకు నియోగిస్తే.. వేడి తగ్గుతుందనే నమ్మకం.. ముఖ్యంగా.. నూతన వధువులు.. ఈ సీజన్లో తప్పకుండా నియోగిస్తున్నారు. పెళ్లి కాని.. అమ్మాయిలు.. గోరింటాకు ఎంత ఎర్రగా పండితే.. అంతా మంచి భర్త వస్తాడనే నమ్మకం.. ఇప్పుడు గ్రామాల కంటే.. పట్టణాల్లోనే ఈ కల్చర్ బాగా పెరిగిపోయింది. కిట్టి పార్టీ మహిళలు.. ప్రత్యేక ఉత్సహాలను ఏర్పాటు చేస్తున్నారు. గోరింటాకు.. చెట్టు కొమ్మలు తీసుకవచ్చి.. అక్కడ తెంపి.. ధ రకాల పాటలు పాడుతూ ఎంజాయ్ చేస్తున్నారు.. ఒక్క రోజంతా ఈ వేడుకను నిర్వహిస్తున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. ఈ సీజన్లో మాత్రమే.. అధికంగా గోరింటాకు లభిస్తుంది.. అంతేకాదు.. ఇప్పుడు ప్రతి ఇంట్లో కూడా గోరింటాకు చెట్టు ఉంది.. ఇప్పుడు.. ఏ వాడలో చూసిన ఈ వేడుకలు చేసుకుంటున్నారు. కొత్తగా పెళ్లైన వధువులు మాత్రం ఖచ్చితంగా ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. ఈ గోరింటాకుతో.. వివిధ రకాల డిజైన్స్ కూడా వేసుకుంటున్నారు. అదే వి ధంగా కళాశాల్లో కూడా.. గోరింటాకు వేడుకలు నిర్వహిస్తున్నారు. అర చేతిలో గోరింటాకు పెట్టుకుంటే.. శరీరంలో ఉన్న వేడి వెళ్లి.. చల్లగా మారుతుందనే నమ్మకం. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేకపోవడంతో.. ప్రతి ఒక్కరు.. ఈ గోరింటాకు వాడుతున్నారు. అదే వి ధంగా పల్లెల్లో కూడా.. ఈ సీజన్లో గోరింటాకు.. అధికంగా వాడుతున్నారు.. ఆషాడం పూర్తయ్యే వరకు.. గోరింటాకు వాడుతుంటారు.. ఎన్నడూ లేని విధంగా.. ఇప్పుడు చాలా ప్రాంతాల్లో గోరింటాకు ఉత్సహాలు నిర్వహించుకుంటున్నారు. ఉదయం నుంచీ సాయంత్రం వరకు ఈ వేడుకలు జరుగుతున్నాయి.. ఓవైపు ఆరోగ్యంతో పాటు మరో వైపు ఉల్లాసంగా గడుపుతున్నారు.. ఖచ్చితంగా ఆషాడ మాసం సీజన్లో గోరింటాకు పెట్టుకుంటామని మహిళలు చెబుతున్నారు. శరీరానికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. మొత్తానికి.. ప్రతి మహిళ.. ఈ సీజన్లో గోరింటాకును పెట్టుకుంటున్నారు..

